అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 217 | 16-09-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



# వృత్తి కాలేజీల బంద్

- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన
- సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

2లో

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది.

# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

- సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన
- ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు
- పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

వార్త 2లో





వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్‌ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.

# ఫీజు బకాయిల పాపం బిఆర్ఎస్‌దే

## నాలుగేళ్ల పాటు చెల్లించకుండా పెండింగ్

## మండిపడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిల పాపం ముమ్మాటికీ బిఆర్ఎస్‌దేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నాలుగేళ్ల పాటు– ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించలేదని విమర్శించారు. నాలుగేళ్లు పెండింగ్‌లో ఉంచడం వల్లే ఇప్పుడు ప్రభుత్వంపై భారం పెరిగిందని తెలిపారు. ఫీజులు



ఎందుకు చెల్లించలేదో చెప్పాలన్నారు. ఇవన్నీపక్కనెట్టి బురద జల్లుతున్నారని మండిపడ్డారు. పల్లెల్లోనే కాదు.. పట్టణాల్లోనూ భారత రాష్ట్రసమితికి ప్రజల ఆదరణ లేదన్నారు. దుర్గం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణం తప్ప.. తెలంగాణకు ఆ పార్టీ చేసిందేమీ లేదని ఆక్షేపించారు. కేటీఆర్ భాష, సంస్కృతి బాగాలేదని.. సీఎంపై వ్యక్తిగత దూషణలు సరికాదన్నారు. యూరియా విషయంలో భారత రాష్ట్ర సమితి దుష్ప్రచారం చేస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సరిపడా యూరియాను ఇవ్వని కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. రైతుల పక్షాన మోదీని, కేంద్రాన్ని భారత రాష్ట్ర సమితి నేతలు ఎందుకు నిలదీయడంలేదని ప్రశ్నించారు. అవినీతి కేసుల్లో ఇరుక్కున్న ఆ పార్టీ నేతలు భాజపాకు భయపడుతున్నారని ఆరోపించారు. కేంద్రాన్ని ప్రశ్నిస్తే.. కేసులు బిగుసుకుంటాయని భారత రాష్ట్ర సమితిలో భయం పట్టు–కుందని వ్యాఖ్యానించారు.

# మహిళల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

- బాలికా విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిందే
- జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా



మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు.

వార్త 2లో

# శ్రీవారి సేవలో మహిళా ప్రముఖులు

## స్వామిని దర్శించుకున్న డికె అరుణ తదితరులు

తిరుమల, అక్షరకలం ప్రతినిధి

తిరుమల శ్రీవారిని పలువురు రాజకీయ ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఎమ్మెల్యేలు మాధవి రెడ్డి, భూమా అఖిలప్రియ, ఎంపీ డీకే అరుణ, ఎంపీ రవి చంద్ర, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా.. స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. శ్రీవారిని దర్శించున్న వారిలో టీమ్‌ఇండియా క్రికెటర్ రవీంద్ర జడేజా సతీమణి, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా ఉన్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామదర్శన సమయంలో స్వామివారి సేవలో ఆమె పాల్గొన్నారు. తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు– చేశారు. దర్శనం అనంతరం రంగనాయ కుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి అందజేశారు.





వార్త 11లో

# సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం

సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ అమిత్ పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

# బండి సంజయ్‌పై కెటిఆర్ పరువునష్టం దావా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కేంద్రమంత్రి బండి సంజయ్‌పై పై భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ వేసిన పరువు నష్టం పిటిషన్‌పై కోర్టులో విచారణ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బండి సంజయ్ నిరాధార వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ కేటీ–ఆర్ ఇటీ–వల పిటిషన్ వేశారు. తనకు బహిరంగ క్షమాపణతో పాటు– రూ.10 కోట్లు– చెల్లించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై సిటీ సివిల్ కోర్టు సోమవారం విచారణ జరిపింది. డిసెంబర్ 15న ఈ కేసు విచారణకు హాజరు కావాలని బండి సంజయ్‌కు సమన్లు జారీ చేసింది.

# వృత్తి కాలేజీల బంద్

## ఫీజు రియంబర్స్‌మెంట్‌పై సర్కార్ పరిశీలన

## సిఎం రేవంత్‌తో భట్టి, శ్రీదర్ బాబుల సమీక్ష

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కాలేజీ యాజమాన్యాల తీరుపై ప్రభుత్వం ఆగ్రహంగా ఉంది. కాలేజీల బంద్‌తో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఐటిశ్శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సిఎం రేవంత్‌తో చర్చించారు. ఈ క్రమంలో తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు అంశం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు కలిసి కీలకంగా చర్చించారు. ప్రభుత్వానికి అందిన సమాచారం ప్రకారం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో సిద్ధమైన విజిలెన్స్ రిపోర్ట్‌ను తిరిగి పరిశీలించాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రిపోర్ట్‌లో అనేక ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా, విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని లాభాల కోసం వినియోగించుకున్నట్లు– స్పష్టంగా తేలినట్టు– తెలుస్తోంది. విద్యార్థి సంఘాలు కూడా ఈ రిపోర్ట్‌ను వెంటనే బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కాలేజీలు విద్యా ప్రమాణాలను విస్మరించి బకాయిల చెల్లింపుల పేరుతో ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. నకిలీ సిబ్బందిని చూపించి అనుమతులు పొందడం, సౌకర్యాలు కల్పించకుండా కోట్లు– దాచుకోవడం, తనిఖీలు తూతూమంత్రంగానే జరగడం వంటి అంశాలను వారు ప్రస్తావిస్తున్నారు. అంతేకాకుండా, కోట్ల రూపాయల నిధులు కాలేజీ యాజమాన్యాల మధ్య చేతులు మారుతున్నాయంటూ ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలిం చేందుకు సిద్ధమవుతోంది. అవసరమైతే అక్రమాలకు పాల్పడిన కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవచ్చని సంకేతాలు ఇస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుల చర్చలు ఈసారి ఎటువంటి నిర్ణయానికి దారితీస్తాయో విద్యార్థులు, కాలేజీలు, తల్లిదండ్రులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# మహిళల భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

## బాలికా విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాల్సిందే

## జాతీయ మహిళా సాధికారత సదస్సులో స్పీకర్ ఓంబిర్లా



తిరుపతి,

మహిళల భాగస్వామ్యం లేకుండా వికసిత్ భారత్ సాధించలేమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొన్నిచోట్ల పాఠశాలలు దూరంగా ఉండటం వల్ల కొందరు చదువుకు దూరమవుతున్నారని చెప్పారు. అలాంటి చోట సాంకేతిక సహాయంతో బాలికలు విద్యావంతులు అయ్యేలా చూడాలన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న జాతీయ మహిళా సాధికారత సదస్సులో రెండో రోజు ఆయన మాట్లాడారు. మహిళలను సామాజిక, ఆర్థిక, రాజకీయ, క్రీడా రంగాల్లో మరింత ముందుకి తీసుకువచ్చేలా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయన్నారు. ప్రతి మహిళకు భద్రత, ఆత్మ నిర్భరత అందించాలి. పంచాయతీ స్థాయిలో కంప్యూటర్ సెంటర్ ఉండేలా చూడాలి. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ–, ఎకనామిక్ రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. మహిళలు ఆర్థిక స్వాతంత్య్రం సాధిస్తే.. భారత్ ఆర్థికంగా వృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి మహిళకు పని కల్పించి, ఆర్థికంగా స్వతంత్రులను చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కమిటీ–లు ప్రణాళికలు రూపొందించాలి.




దేశంలోని ఆఖరి మహిళకు కూడా ఫలితాలు అందేలా ప్రణాళికలు ఉండాలి. పంచాయతీ, మున్సిపాలిటీ– నుంచి పార్లమెంట్ వరకు ప్రతి ఒక్కరూ మహిళల వృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామీణ స్థాయి నుంచే మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. అన్ని రాష్ట్రాల్లో విమెన్ కమిటీ–లు ఏర్పాటు– చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఆర్థిక, సామాజిక స్వావలంబన సాధించకపోతే మనం వికసిత్ భారత్ కల సాకారం చేసుకోలేం' అని ఓం బిర్లా అన్నారు.



# పకడ్బందీగా వీధి దీపాల నిర్వహణ

## సోలార్ పవర్‌పై సాధ్యాసాధ్యాల పరిశీలన

## ఐఐటి సంస్థలతో ఆడిటింగ్ జరిపేలా చర్యలు

## పెద్ద కంపెనీల నుంచి టెండర్ల ఆహ్వానం

## అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో సీఎం రేవత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో అధికారులకు పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని మార్గనిర్దేశర చేశారు. రాష్ట్రంలోని అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని ఆదేశించారు. ఏఐతో ఎప్పటికప్పుడు విశ్లేషణ చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధిదీపాల నిర్వహణను గ్రామ పంచాయతీకి అప్పగించాలని మార్గనిర్దేశర చేశారు . రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణలో సమూల మార్పులు తీసుకురావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేమ నరేందర్‌రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు– అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వీధిదీపాల ఏర్పాటు–, నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుండి –టె–ండర్లను పిలవాలని సూచించారు. దీనివల్ల పారదర్శకత పెరిగి, సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వీధిదీపాల కోసం సౌరశక్తి వినియోగం సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వీధిదీపాల పనితీరును నిర్ధారించడానికి ఐఐటీ– వంటి ప్రతిష్టాత్మక సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సీఎం ఆదేశించారు. అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వీధిదీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి, కేంద్రంగా పర్యవేక్షించే విధానాన్ని రూపొందించాలని సూచించారు. దీని ద్వారా ప్రతి దీపం స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వీధిదీపాల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కృత్రిమ మేధస్సు ద్వారా ఎప్పటికప్పుడు విశ్లేషణ జరిపి, సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కారాలు తీసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్ ప్రకారం, గ్రామీణ ప్రాంతాల్లో వీధిదీపాల నిర్వహణను పూర్తిగా గ్రామపంచాయతీలకే అప్పగించాలని నిర్ణయించారు. సర్పంచ్‌లకు దీపాల ఏర్పాటు–, నిర్వహణపై పూర్తి అధికారం ఇవ్వబడుతుంది. అయితే, ఈ పనులపై ఎంపీడీవో స్థాయిలో పర్యవేక్షణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి వీధిదీపం, ప్రతి పోల్‌పై సర్వే చేయాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా సమస్యలు, లోపాలు, అదనపు అవసరాలను గుర్తించి త్వరితగతిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటు–ందని అన్నారు. వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకుంటున్న ఈ చర్యలు రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఒక మోడల్‌గా నిలుస్తాయని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. పారదర్శక విధానాలు, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, గ్రామీణ స్థాయి అధికారానికి బాధ్యత కల్పించడం ద్వారా వీధిదీపాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# నాలాల కబ్జా వల్లనే అకస్మాత్తు వరదలు





## కొట్టుకుపోయిన ఇద్దరికి 5లక్షల చొప్పునపరిహారం

## నగరంలో అనేక చోట్ల ఇలాంటి కబ్జాల వల్లనే ప్రమాదాలు

## మాగంబస్తీలో రంగనాథ్, కలెక్టర్ హరిచందన పర్యటన

హైదరాబాద్,

భారీ వర్షం నేపథ్యంలో ఆదివారం రాత్రి అఫ్జల్‌సాగర్‌లో ఇద్దరు గల్లంతయ్యారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల కబ్జా వల్లే వరద సమయంలో ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక నిర్మాణం కారణంగా నాలాల్లో వరద నీరు అడ్డుపడింది. అఫ్జల్ సాగర్ వద్ద కొన్ని ఇళ్లు తొలగింపునకు నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికే ముగ్గురు గల్లంతయ్యారు.. ఇద్దరు మృతిచెందారు. అన్ని సమస్యల పరిష్కారానికీ హైడ్రా కృషిచేస్తుందని తెలిపారు. అఫ్జల్‌సాగర్ డ్రైనేజీలో ఇద్దరు గల్లంతైన ఘటనలో బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ప్రకటించారు. గల్లంతైనవారి ఆచూకీ ఇంకా లభించలేదన్నారు. పాత ఇళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. కొన్ని నాలాలపై నిర్మాణాలు ఉన్నాయి.. వాటితో అందరికీ ప్రమాదమేనని హెచ్చరించారు. అఫ్జల్‌సాగర్ పరిధిలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ ఆదివారం రాత్రి భారీ వర్షాలతో వణికిపోయింది. అకస్మాత్తుగా కురిసిన కుండపోత వాన కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు మునిగిపోయాయి. ఫ్లాష్‌ఫ్లడ్స్ కారణంగా రోడ్లు, కాలనీలు వరద నీటితో నిండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆసిఫ్‌నగర్‌లోని మాంగర్‌బస్తీ ప్రాంతం అతలాకుతలమైంది. వరద నీటికి ఇద్దరు కొట్టుకుపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆ ఘటనతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ హరిచందన, హైడ్రా కమిషనర్ రంగనాథ్ తక్షణమే రంగంలోకి దిగారు. మాంగర్‌బస్తీ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ప్రజలకు జరిగిన ఇబ్బందులను తెలుసుకొని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి స్పష్టమైన యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నట్టు– వెల్లడించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాంగర్‌బస్తీ మాత్రమే కాదు, హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో నాలాలు కబ్జాకు గురయ్యాయని ఆయన పేర్కొన్నారు. అలాంటి కబ్జాలు ఉండటం వల్లే ఫ్లాష్‌ఫ్లడ్స్ రూపంలో విపత్తులు సంభవిస్తున్నాయని గుర్తుచేశారు. మాంగర్‌బస్తీ ఘటన మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా వ్యవస్థ ప్రాధాన్యత ప్రజలకు ఇప్పుడు బాగా అర్థమవుతోందని రంగనాథ్ వివరించారు. అంతేకాదు, ఈ మోడల్‌ను చూసి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా హైడ్రా తరహా వ్యవస్థ అవసరమన్న డిమాండ్ వస్తోందని తెలిపారు. మాంగర్‌బస్తీ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ఆ ప్రాంతంలో 145 ఇళ్లు నాలాపైనే నిర్మించబడ్డాయని తెలిపారు. స్థానికులు ముందుకొస్తే, వారికి ప్రభుత్వ పథకంలో అందించే ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా దీనిపై స్పందిస్తూ, మాంగర్‌బస్తీ సమస్యకు వారంరోజుల్లో పరిష్కారం చూపుతామని చెప్పారు. నాలాకు అడ్డుగా ఉన్న నాలుగైదు ఇళ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. అయితే, అన్ని ఇళ్లను తొలగిస్తారని భయపడాల్సిన అవసరం లేదని, ప్రజల ఇళ్లను కూల్చేయాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. మాంగర్‌బస్తీ ఘటనతో ప్రభుత్వ యంత్రాంగం కదిలిపోయింది. నాలాల కబ్జాలు, అనధికార నిర్మాణాలు, వర్షాకాలంలో పునరావృతమయ్యే వరద సమస్యలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులు తేల్చుకున్నారు. వచ్చే వారాల్లో స్పష్టమైన చర్యలు అమలులోకి వస్తాయని, ప్రజలు నమ్మకంగా ఉండాలని సూచించారు.



# అమెరికాను సురక్షితం చేయడమే లక్ష్యం

### నాగమల్లయ్య హత్యపై తీవ్రంగా స్పందించిన ట్రంప్



**వాషింగ్టన్,**

అమెరికాను మళ్లీ సురక్షితం చేయడమే తమ లక్ష్యమని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని అన్నారు. అక్రమ వలసలను ఇక ఎంతమాత్రం ఉపేక్షించబోమని అన్నారు. డాలస్‌లో భారతీయుడు చంద్ర నాగమల్లయ్యను క్యూబా వలసదారుడు హత్య చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై ఫస్ట్ డిగ్రీ కింద అభియోగాలు నమోదు చేసి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. 'ఇకపై అక్రమ వలసదారులపై మెతకవైఖరి అవలంబించబోమని స్పష్టం చేశారు. 'చంద్ర నాగమల్లయ్య హత్య కేసులో సంచలన విషయాలు నా దృష్టికి వచ్చాయి. డాలస్‌లో మల్లయ్యకు మంచి పేరుంది. అలాంటి వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. తన భార్య, కుమారుడు చూస్తుండగానే ఈ ఘోరం జరిగింది. మా దేశానికి సంబంధం లేని, క్యూబాకు చెందిన అక్రమ వలసదారుడు ఈ దురాగతానికి పాల్పడ్డాడు' అని ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికలో పోస్టు పెట్టారు. గతంలో బైడెన్ ప్రభుత్వం అనుసరించిన విధానమే నిందితుడు మార్టినెజ్ అమెరికాలో నివసించేందుకు దోహదపడిందని ట్రంప్ విమర్శించారు. అతడికి నేరచరిత్ర ఉన్నా.. నివాసానికి అనుమతించారని ధ్వజమెత్తారు. 'ఈ వ్యక్తి క్రూరమైన నేరాలకు పాల్పడి గతంలోనే అరెస్టయ్యాడు. చిన్నారిపై లైంగిక దాడి, దొంగతనం తదితర కేసులు అతడిపై నమోదయ్యాయి. అలాంటి వ్యక్తిని బైడెన్ మా గడ్డ మీదకు తీసుకొచ్చారు. ఎందుకంటే క్యూబా ఇలాంటి దుష్టులను తమ దేశంలో ఉంచుకోవాలను కోలేదు. అక్రమ వలసదారులపై ఇక సున్నితంగా వ్యవహరించబోను' అంటూ ట్రంప్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 10న ఓ మోటెల్‌లో నాగమల్లయ్య హత్యకు గురయ్యారు. క్యూబాకు చెందిన యోర్డానిస్ కోబోస్ మార్టినెజ్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. వెంటనే పోలీసులు అతడిని అరెస్టు చేశారు. నాగమల్లయ్య తల నరికి మరీ దానికి చెత్తబుట్టలో వేయడంతో ఈ కేసు సంచలనంగా మారింది.

# వైద్యకళశాలల నిర్మాణం పేరుతో 5వేల కోట్లు అప్ప

### జగన్ చేసిన ఆ అ÷-పు ఎక్కడికి మళ్లిందో

### టిడిపి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శలు



**రాజమహేంద్రవరం,**

రాష్ట్రంలో వైద్య కళాశాలలు నిర్మిస్తామని జగన్ ప్రభుత్వం రూ.5వేల కోట్ల అప్పు చేసిందని.. ఆ నిధులు ఎటు మళ్లించారో సమాధానం చెప్పాలని తెదేపా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ అన్నట్టుగా రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ చూసి ఆహా అనలేం. వైకాపా కార్యాలయాన్ని మాత్రం ఓహో అనేలా నిర్మించుకున్నారు. ప్రైవేటీకరణకు పీపీపీకి మధ్య వ్యత్యాసం తెలియని జగన్ ఐదేళ్లు సీఎంగా ఎలా పనిచేశారు. అనేక అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో పీపీపీ విధానంలోనే వైద్య కళాశాలలు కొనసాగుతున్నాయి. పీపీపీ మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా మెరిట్ సీట్లను కూటమి ప్రభుత్వం 42 నుంచి 50 శాతానికి పెంచింది. జగన్ అధికారంలో ఉండగా ఎందుకు పెంచలేదో వైకాపా సమాధానం చెప్పాలి. జగన్ మాపై బురద చల్లేసి కడుక్కోమంటు-న్నారు. ఫ్యాక్షన్ తరహాలో మెడికల్ కాలేజీల కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జగన్ ఉండటం శ్రేయస్కరం కాదు. రాష్ట్ర శ్రేయస్సు కోసం ఆయన జైలులో ఉండటమే మంచిది. జగన్ తరహాలోనే ఆయన శిష్యులు కూడా ఫేక్ మాటలు మాట్లాడుతున్నారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రోజురోజుకీ దిగజారిపోతున్నారని ఆదిరెడ్డి వాసు విమర్శించారు. గోదావరి పుష్కరాల పనులు డిసెంబర్ నుంచి ప్రారంభమవుతాయని ఆదిరెడ్డి వాసు తెలిపారు. రూ.1500 కోట్లతో అధికారులు అంచనాలు రూపొందించారన్నారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ ఎన్నికల్లో నాలుగోసారి విజయం సాధించబోతున్నామని చెప్పారు.

# మహిళలంతా కలసికట్టుగా నడవాలి

### అప్పుడే మహిళా సాధికారత సాధ్యం

### మహిళా సదస్సులో స్పీకర్ అయ్యన్నపాత్రుడు

తిరుపతి

మహిళలు ముందుకు వస్తేనే ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. వారు ముందున్న వ్యవహారాల్లో అభివృద్ధి సాగుతోందన్నారు. వారు చొరవ తీసుకుంటే ఏ పనైనా పూర్తి చేయగలని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. మహిళలను విద్యావంతులను చేయాలని, వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ సదస్సులో చర్చించిన అంశాలు కొత్త దిశను చూపిస్తాయన్నారు.మహిళలకు అన్ని రాష్ట్రాల్లో సమాన హక్కులు కల్పించాలి. విద్య, ఉపాధి అవకాశాలు అందించాలి. వారు విద్యావంతులైతే వృద్ధి సాధించగలం. ఏటా ఇలాంటి సమావేశాలు జరగాలని కోరుకుంటు-న్నాను. 3 ఏళ్లలో ఏపీకి రాజధాని సిద్ధం అవుతుంది. అప్పుడు అమరావతిలోనూ ఈ సదస్సు నిర్వహించే అవకాశం ఇవ్వాలి. అందరం కలిసి నడిస్తేనే మహిళా సాధికారత కార్యరూపం దాలుస్తుందని అయ్యన్నపాత్రుడు తెలిపారు

# భూముల అమ్మకం.. ఆదాయ మార్గాలపై దృష్టి

### రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులతో పరేషాన్

### ఆదాయం సమకూర్చే రంగాలపై ప్రత్యేక ఫోకస్



**హైదరాబాద్,**

రాయదుర్గంలో భూమి అమ్మకానికి ప్రభుత్వం సిద్దమయ్యింది. ఎక్కడెక్కడ ఆస్తులు ఉన్నాయో గుర్తించి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. గతంలో కెసిఆర్ ఇలాగే చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నారు. సంక్షేమం పేరిట దుబారాను ఆపితే కొంతయినా భారం తగ్గుతుంది. కానీ అలా చేయకండా ఉన్న భూములను తెగనమ్ముతున్నారు. కంచగచ్చిబౌలి భూముల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడంతో అవి ఆగిపోయాయి. లేకుంటే ఈపాటికే ఫలహారంగా మారేవి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి, అమ్మకాలపైనే దృష్టి సారించారు. ఖర్చులు విపరీతంగా పెరగడం చూస్తున్నాం. ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో కాలేజీలు మూతపడ్డాయి. ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే భారంగా మారిన పథకాలపై సమీక్షలు చేయడం లేదు. కేవలం ఆదాయాలను ఎలా పెంచుకోవాలన్న దానిపైపే దృష్టి సారించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే నిధులు అవసరం. దీంతో ఆదాయ వనరులను పెంచుకుని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా ప్రధానంగా కమర్షియ ల్ ట్యాక్స్, ఎక్సైజ్, గనులు, రిజిస్ట్రేషన్ల శాఖలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు.. ఆదాయ వనరుల సమీకరణ, లక్ష్యాలపై ఇటీవల కేబినెట్ సబ్ కమిటీ- సమావేశమైంది. లక్ష్య సాధనకు అన్ని శాఖలు పక్కా ప్రణాళికల తో ముందుకు సాగాలని సబ్ కమిటీ- అధికారులకు సూచించింది. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమల తరలింపునకు ప్రభుత్వం విధివిధానాలు రూపొందించే పనిలో నిమగ్నమైంది. కెసిఆర్ హయాంలో ఆజామాబాద్, నాచారం, ఉప్పల్ పారిశ్రామిక వాడలను తరలించి అక్కడ ఉన్న భూములను టెండర్ పెట్టాలని చూశారు. హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న జిల్లాల్లో నూతనంగా పారిశ్రామికవాడల ఏర్పాటుకు సర్కారు యోచిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా హైదరాబాద్‌కు సమీపంలో ఉండటంతో, పలు ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. జిల్లా పరిధిలో హైదరాబాద్-విజయవా(65), హైదరాబాద్-భూపాలపల్లి(163) జాతీయ రహదారులు ఉండటంతో పాటు- సమీపంలోనే రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కూడా అందుబాటులో ఉంది. ఈ నేపథ్యంలో రీజనల్ రింగ్‌రోడ్డు వెంట ఇండస్ట్రియల్ జోన్‌లను ఏర్పాటు చేయనున్నట్టు-ప్రభుత్వం ప్రకటించింది. మరోవైపు ఇప్పటికే జిల్లాలో భువనగిరి, చౌటు-ప్పల్, బీబీనగర్, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో పలు పరిశ్రమలు ఉన్నాయి. జిల్లాలో టీఎస్ ఐ-పాస్ కింద మొత్తం 1,090 పరిశ్రమలు ఉండగా, వీటి ద్వారా 41,270 మంది ఉపాధి పొందుతున్నారు. టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల కింద 796యూనిట్లు-మంజూరయ్యాయి. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఎంఎ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రాష్ట్ర ఆదాయాన్ని మెరుగు పరిచేందుకు ప్రభు త్వం సిద్ధమవుతోంది. అందులో భాగంగా అన్ని శాఖలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న ప్రాంతాల్లో ఆదాయం పెంపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఆయా ప్రాంతాల్లో నగరానికి చేరువలో ఉండటంతో రియల్ ఎస్టేట్‌తో పాటు-ఎక్సైజ్ , వాణిజ్య పన్నులశాఖ ద్వారా సర్కారుకు ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుతం ఉన్న ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు హైదరాబాద్ సమీపం లో ఉన్న జిల్లాలో పారిశ్రామికాభివృద్ధితో పాటు టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు సన్నద్ధమవుతోంది. జిల్లా కేంద్రాల్లో విలువైన భూములను కాపాడేందుకు కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీచేసింది. మైనింగ్‌శాఖ పరిధిలో ఖనిజ సంపదను వెలికితీయడం ద్వారా ఆదాయం సమకూరుతోంది. ఈ శాఖల ద్వారా ప్రభుత్వం మరింత ఆదాయ పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులు అధ్యయనం చేస్తున్నారు.

# పితృపక్షాలకు ప్రసిద్ధం ఈ తీర్థం

### నైమిశారణ్యం సమీపంలో వెలసిన క్షేత్రం

### హత్యహరణ తీర్వంలో ఏటా లక్షల మంది రాక

**లక్నో,**

ఈ నెలలో పితృపక్షాలు నడుస్తున్నాయి. పితృదేవతలకు తర్పణాలు వదులుతున్నారు. తిథుల ప్రకారం తద్దినాలు పెట్టని వారు ఈ మాసంలో పెద్దలకు బియ్యం ఇస్తుంటారు. పుష్కరాలసమయంలోనూ నదీ తారాల్లోనూ, ప్రత్యేకించి గయలో శ్రాద్దాలుపెడుతారు. కాశీ కూడా ఇందుకు అనువుగా భావిస్తారు. అయితే మరో తీర్వం కూడా ఇందుకు ప్రత్యేకించి ఉంది. మన దేశంలో అనేక ప్రాముఖ్య పుణ్యక్షేత్రాలు, తీర్థయాత్ర స్థలాలు ఉన్నాయి. ఒకొక్క స్థలం ఒకొక్క విశిష్టతని కలిగి ఉంటుంది. అదే విధంగా మన దేశంలో పితృపక్ష సమయంలో ఒక తీర్థయాత్ర స్థలంలో శ్రాద్ధ కర్మలను నిర్వహించడం. తర్పణం విడవడం.. పూర్వీకుల ఆత్మలకు శాంతిని ఇస్తుందని, వారు మోక్షాన్ని పొందుతారని నమ్ముతారు. ఈ ప్రదేశం శతాబ్దాలుగా సంచరిస్తున్న ఆత్మలకు మోక్షానికి మార్గదర్శకంగా పరిగణించబడుతుంది. ఇక్కడే పాండవులు తమ పూర్వీకులకు శ్రాద్ధ కర్మలను నిర్వహించినట్లు- స్థల పురాణం..ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ జిల్లాలో ఉన్న హత్య హరణ తీర్థం,పితృపక్ష సమయంలో ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుంది. ఈ పవిత్ర స్థలం పూర్వీకులను ఋణం నుంచి విముక్తి, చేయడమే కాదు సంచరించే ఆత్మలకు శాంతిని, మోక్షాన్ని అందించే తీర్ధ యాత్రా స్థలంగా యుగయుగాల కాలం నుంచి ప్రసిద్ధి చెందింది. రామాయణం, మహాభారత కాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయాలు ఈ ప్రదేశాన్ని మరింత ముఖ్యమైనవిగా చేశాయి. భూమి మధ్యలో ఉన్న పవిత్ర స్థలం ఈ పుణ్యక్షేత్రం హర్దోయ్ జిల్లాలోని బెనిగంజ్ ప్రాంతంలో ఉంది. ఈ ప్రదేశం భూమి మధ్యలో ఉందని చెబుతారు. పితృపక్ష సమయంలో ఈ ప్రదేశం ప్రపంచానికి , మరణానంతర జీవితానికి మధ్య దూరాన్ని తొలగిస్తుందని నమ్ముతారు. ఇక్కడ చేసే నిర్వహించే శ్రాద్ధ కర్మలు, ప్రార్థనలు నేరుగా పూర్వీకులకు చేరుతాయని నమ్మకం. అందుకే పితృ పక్ష సమయంలో ఈ తీర్థయాత్రా స్థలంలో భారీ రద్దీ నెలకొంటుంది.

సంచరిస్తున్న ఆత్మలకు శాంతి, మోక్షం ఇచ్చే ప్రదేశం హర్దోయ్‌లోని బెనిగంజ్ ప్రాంతంలో ఉన్న హత్యహరన్ తీర్థం ప్రాముఖ్యత రామాయణం, మహాభారతకాలం నాటిది. వేదాల ప్రకారం ఈ ప్రదేశం ఒకప్పుడు శివుడు తపస్సు చేసిన ప్రదేశం. శివ పురాణం ప్రకారం పార్వతి దేవి దాహం తీర్చడానికి.. శివుడు సూర్య భగవానుడికి అర్ఘ్యం ఇస్తూ.. ఆ నీటి ద్వారా ఒక చెరువును సృష్టించాడు. అప్పుడు పార్వతి దేవి ఈ చెరువులోని నీటిని తాగింది. సూర్య గ్రహణం రోజున దానం చేయడం ఫలవంతం.. వేటిని దానం చేయాలంటే.. మహాభారత యుద్ధం తర్వాత పాండవులు యుద్ధంలో మరణించిన తమ కుటుంబ సభ్యులకు ఇక్కడే తర్పణం ఆచరించారు. ఈ ప్రదేశంలో శ్రద్ధా తర్పణం చేయడం వల్ల అసంతృప్త ఆత్మలకు శాంతి, మోక్షం లభిస్తుందని నమ్ముతారు. అదేవిధంగా అయోధ్యకు తిరిగి వచ్చేటప్పుడు బ్రహ్మహత్యా పాపం నుంచి బయటపడటానికి శ్రీరాముడు కూడా ఈ కుండంలో స్నానమాచరించాడని నమ్మకం. ఆ తర్వాత ఈ ప్రదేశం మోక్షాన్ని అందించే తీర్థయాత్రగా ప్రసిద్ధి చెందింది. నైమిశారణ్యంతో ముడిపడి ఉన్న ప్రాముఖ్యత ఈ తీర్థయాత్ర స్థలం ఋషుల తపస్సు స్థలం అయిన నైమిశారణ్యానికి సమీపంలో ఉంది. ఇది దీని ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. వేదాలు , పురాణాలలో నైమిశారణ్యాన్ని తపస్సు , జ్ఞాన కేంద్రంగా పరిగణిస్తారు. అందువల్ల హత్య హరణ తీర్థం ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాముఖ్యత రెండూ చాలా లోతైనవి.

పితృ పక్షంలో విశేష ప్రాముఖ్యత పితృ పక్ష సమయంలో దేశ విదేశాల నుంచి భక్తులు తమ పూర్వీకులకు తర్పణం, శ్రద్ధా కర్మలను చేయడానికి ఇక్కడకు వస్తారు. ఇక్కడ చేసే దానధర్మాలు , స్నానం పూర్వీకుల ఆశీస్సులను ప్రసాదిస్తుందని నమ్ముతారు.చెరువు చుట్టూ ఉన్న పురాతన చెట్లు- , రాళ్ళు ఇప్పటికీ ఈ ప్రదేశం ప్రాచీనత, దైవత్వానికి నిదర్శనంగా ఉన్నాయి.






అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్దం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా



పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13–17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి హఠాన్మరణం

**అనంతపురం**

వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు– చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# వనదుర్గ ఆలయానికి వరదపోటు

## మరోమారు ఆలయం మూసివేత

**మెదక్,**

జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

# సుపరిపాలన వేళ వైషమ్యాల కుట్రలు

## జనసైనికులు అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు

**అమరావతి,**

రాష్ట్రం అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్నామని అలాంటి వేళ ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు కుట్రలు మొదలయ్యాయని డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ జనసేన పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. వారు చేసే దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య యుతంగా, చట్ట ప్రకారం తిప్పికొడదామని పార్టీ శ్రేణులకు డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు. శనివారం అమరావతిలోని పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులను ఉద్దేశించి డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ముసుగులోనో.. యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో.. మరో మార్గంలోనో కులాలు మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని గత పదేళ్లుగా చూస్తున్నామని ఆయన వివరించారు. వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావరణానికి తావీయ వద్దంటూ పార్టీ శ్రేణులకు ఆయన హితవు పలికారు. అలాంటి ఆవేశాలు ప్రదర్శిస్తే కుట్రదారులు ఆశించిన ప్రయోజనాలు నెరవేరుతాయన్నారు. ఆ క్రమంలో ఇటీ–వల మచిలీపట్నంలో చోటు– చేసుకున్న ఘటనను ఈ సందర్భంగా ఆయన ఉదాహరణగా వివరించారు. ఒక యూట్యూబ్ ఛానెల్‌లో వ్యక్తి అభ్యంతరకర భాష ఉపయోగించి మాట్లాడారని చెప్పారు. అతను ఆ విధంగా మాట్లాడేలా సిద్ధం చేసి.. ప్రచారం చేయడం వెనక ఉన్న కుత్సిత ఆలోచనను మనం పసిగట్టాల్సి ఉందని పార్టీ శ్రేణులకు డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఈ అంశంపై చట్ట ప్రకారం కేసులు పెట్టి ముందుకు వెళ్ళాల్సి ఉందని సూచించారు. అంతేకానీ.. తొందరపడి మరో మార్గంలో వెళ్ళి ఘర్షణ పడటం ద్వారా సమస్య జటిలం అవుతుందని అభిప్రాయ పడ్డారు. కులాలు, మతాల మధ్య విభేదాలు తీసుకు వచ్చే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఫిర్యాదు చేయాల్సి ఉందంటూ పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ముందుకు వెళ్ళాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలతోపాటు– కూమిటీ–లోని నేతలను సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ చానెల్స్ రూపంలోనో, విశ్లేషకుల ముసుగులోనో రెచ్చగొట్టే వారినీ, అభ్యంతరకర రీతిలో మాట్లాడే వారినీ భారత న్యాయ సంహిత ప్రకారం చట్టం ముందు నిలపాలని పేర్కొన్నారు. వీరి వెనక ఉండి.. వ్యవస్థీకృతంగా రెచ్చగొట్టి కుట్రలు చేసే వారిపైనా ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయించాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. అయితే మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలంటూ ఇప్పటికే పార్టీలోని నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చానని వెల్లడించారు. ఈ ఘటనలో పాలు పంచుకున్న వారికి నోటీ–సులు ఇచ్చి వివరణ తీసుకోవాలని కూడా ఇచ్చానని వివరించారు. కుట్రలు చేసే వారి కుత్సిత నైజం కలిగిన పార్టీ, ఆ పార్టీ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ రాజకీయ పార్టీలు సోషల్ మీడియా ముసుగులో అనుసరిస్తున్న వైఖరిపై జనసేన పార్టీ కేడర్‌కు ఈ సం దర్భంగా డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ అప్రమత్తం చేశారు.

# అమరావతిపై నాలుక మడత మాటలు

## ఆనాడు మూడుముక్కలాట ఆడింది వారే

## ఇప్పుడు మాట మార్చిమాట్లాడిందీ వారే

## వైకాపా తీరు మారకుంటే 11 సీట్లు కూడా రావు

## డయేరియా మరణాల వార్తలు అబద్ధం

## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

**విజయవాడ**

: వైకాపా అధ్యక్షుడు జగన్‌కు రాజధానిపై స్పష్టత లేదని మంత్రి నారాయణ విమర్శించారు. గతంలో మూడురా జధానులని ప్చారం చేసిన విషయం మరచిపోయి మాట్లాడుత ున్నారని అన్నారు. ఆనాడు వైకాపా బాధ్యతతాయుతంగా పనిచేసివుంటే ఇవాళ రాజధాని పూర్తి అయివుండేదన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజధానిపై వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. రాజధానికి 30వేల ఎకరాలు కావాలని అసెంబ్లీలో జగనే చెప్పారు. ఆ తర్వాత పొలిటికల్ గేమ్‌తో మూడు ముక్కలాట ఆడారు. ఏ పార్టీ అయినా.. ప్రజల అభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి. అనంతపురం, శ్రీకాకుళానికి అమరావతి సెంటర్ పాయింట్‌లో ఉంది. అమరావతికి రైల్వే కనెక్టవిటీ–, పోర్టు, ఎయిర్ పోర్టు దగ్గరలోనే ఉన్నాయి. రాజధానిగా అమరావతిని అంగీకరించి అసెంబ్లీలో జగన్ కూడా చేతులెత్తారు. మళ్లీ ప్రభుత్వం రాగానే మాట మార్చారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని.. మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు. రాజధానిని అభాసుపాలు చేసిన ఘనత జగన్‌దని అన్నారు. ఇలా చేస్తే భవిష్యత్‌లో ప్రజలు ఆ 11 సీట్లు– కూడా ఇవ్వరు. గదిలో కూర్చొని నలుగురైదుగురు ఇచ్చే సలహాలు పాటించకూడదు. సజ్జల ఆ పార్టీలో సీనియర్‌నేత.. ఆయన చెబితే వైకాపా చెప్పినట్టే కదా. వారి పార్టీ అభిప్రాయమే ఆయన చెప్పారు. నేను మంత్రిగా మాట్లాడితే సీఎం చంద్రబాబు చెప్పినట్టే కదా. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. అమరావతి, విజయవాడ, మంగళగిరి, తెనాలి, గుంటూరు కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని మంత్రి నారాయణ వివరించారు. విజయవాడలోని న్యూరాజరాజేశ్వరిపేటలో డయేరియా మూలాలు ఎక్కడున్నాయో కనుక్కొనేందుకు దృష్టి పెట్టామని మంత్రి నారాయణ తెలిపారు. ఆర్‌ఆర్ పేటలో శనివారం ఆయన పర్యటించారు. స్థానిక పాఠశాలలో ఏర్పాటు– చేసిన డయేరియా మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. నూతన ప్రభుత్వాసుపత్రిలో బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఈ సాయంత్రం లేదా రేపు ఉదయానికి నీటి పరీక్షల నివేదికలు వస్తాయన్నారు. రిపోర్టులు వచ్చాక అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. డయేరియాకు కారణం తాగునీరా లేదా ఫుడ్ పాయిజన్ అన్నది స్పష్టత రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే 15 వేల వాటర్ క్యాన్ల ద్వారా తాగు నీరు సరఫరా చేస్తున్నట్లు– తెలిపారు. ఇప్పటివరకు 150 మంది చికిత్స తీసుకుని ఇంటికెళ్లారని వివరించారు. డయేరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించలేదని పేర్కొన్నారు. ప్రజలెవరూ వదంతులు నమ్మవద్దని సూచించారు.

# ఎపిలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

## పలు జిల్లాల ఎస్పీల బదిలీలు..నియామకాలు

## తిరుపతి ఎస్పీగా తిరిగి సుబ్బారాయుడు నియామకం

**అమరావతి,**

మొన్న ఐఎఎస్‌లను బదిలీచేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. కాగా, వీటిలో ఏడు జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులను నియమించారు. అలాగే మరో ఏడు జిల్లాలకు ఇతర జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు. అదే విధంగా 12 జిల్లాల్లో ఉన్న వారినే ఎస్పీలుగా కొనసాగిస్తున్నట్లు– జారీ చేసిన ఉత్తర్వుల్లో సీఎస్ స్పష్టం చేశారు. తిరుపతి ఎస్పీగా గతంలో తొలగించిన సుబ్బారయుడుని తిరిగి నియమించారు. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ: రాహుల్ మీనా, బాపట్ల జిల్లా ఎస్పీ: ఉమామహేశ్వర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ: అజితా వేజెండ్ల,తిరుపతి జిల్లా ఎస్పీ: సుబ్బారాయుడు, అన్నమయ్య జిల్లా ఎస్పీ: ధీరజ్ కునుగిలి,వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ: నచికేత్, నంద్యాల జిల్లా ఎస్పీ: సునీల్ షెరాన్ కొత్త ఎస్పీలుగా నియమితులయ్యారు. విజయనగరం జిల్లా ఎస్పీ: ఎ.ఆర్.దామోదర్, కృష్ణా జిల్లా ఎస్పీ: విద్యాసాగర్ నాయుడు, గుంటూరు జిల్లా ఎస్పీ: వకుల్ జిందాల్, పల్నాడు జిల్లా ఎస్పీ: డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లా ఎస్పీ: హర్షవర్ధన్ రాజు,చిత్తూరు జిల్లా ఎస్పీ: తుషార్ డూడి,శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ: సతీష్ కుమార్ వీరంతా ఈ జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేయబడ్డారు. మరోవైపు శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగుతారని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉంది. ఇక, ఈ వారంలో రోజుల వ్యవధిలోనే రెండు దశల్లో పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆ వెంటనే ఐపీఎస్ అధికారులను కూటమి ప్రభుత్వం బదిలీ చేసింది.

# జిఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

## క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట

## కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు

## 22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల

## భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్దిని సాధించిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ,**

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025–26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి–సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

# అమెరికాలో మృతి చెందిన యువకుడి మృతదేహం రాక

ఒంగోలు,¯ అమెరికాలో స్విమ్మింగ్ పూల్ లో ప్రమాదవశాత్తు మృతి చెందిన బాపట్ల జిల్లా మార్టూరు చౌదరి కాలనీకి చెందిన గ్రానైట్ వ్యాపారి పాటిబండ్ల వేణు బాబు కుమారుడు లోకేష్ (27) మృతదేహం గురువారం మార్టూరుకుచేరుకుంది. ఉన్నత చదువుల కోసం డల్లాస్ వెళ్లి అక్కడే సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్న లోకేష్ అమెరికా కాలం మానప్రకారం గత గురువారం మృతి చెందిన సంగతి తెలిసిందే. అమెరికా ప్రభుత్వ లాంఛనాలు పూర్తి చేసుకొని లోకేష్ మృతదేహం గురువారం మార్టూరు చేరుకుంది. మృతదేహాన్ని చూసి కుటుంబసభ్యులు రోధించిన తీరు చూపరులను కలచివేసింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం

## టీ20ఐలో అత్యధిక స్కోరు

## జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం

సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్?లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్?లో భాగంగా రీసెంట్?గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్?తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి.మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్?లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్?కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్?తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్?లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్చ్యూన్? బౌలింగ్?లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులులి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్?లు ఉండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41లి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు %జం% గాంబియా), నేపాల్ (314/3 %జం% మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయియి ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది.కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్?పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్?తో బ్రేక్ చేసింది.



ఇదివరకు ఈ లిస్ట్?లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్?పై టీమ్ఇండియా 297 పరుగులు చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ 304 రన్స్?తో భారత్ రికార్డ్? బద్దలుకొట్టింది.ఈ మ్యాచ్?లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాల్ట్ బ్యాటింగ్ గురించే. అతడు తొలి ఓవర్ నుంచే రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును జెట్ స్పీడ్?తో పరిగెత్తించాడు. అతడి దెబ్బకు కగిసో రబాడ (70 పరుగులు), విలియమ్స్ (62 పరుగులు), మార్కో జాన్సన్ (60 పరుగులు) లాంటి స్టార్ బౌలర్లకు సైతం భారీ స్థాయిలో పరుగులు ఇచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ తరఫున వేగవంతమైన టీ20 సెంచరీ (39 బంతుల్లో) చేసిన రికార్డ్ కొట్టాడు. అలాగే ఆ జట్టు నుంచి టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన బ్యాటర్?గానూ నిలిచాడు. కాగా, సాల్ట్ 2025 ఐపీఎల్?లోనూ ఆర్సీబీ తరుఫున అద్భుతమైన ఇన్నింగ్స్?లు ఆడాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ 16.1 ఓవర్లలోనే 158 రన్స్?కు ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. టీ20 చరిత్రలోనే ఇంత భారీ తేడాతో నెగ్గిన జట్టుగా ఇంగ్లాండ్ వరల్డ్ రికార్డ్ కొట్టింది. జాంబియా బౌలర్లు చాలా నిస్సహాయంగా కనిపించారు. వీరంతా జింబాబ్వే బ్యాటర్స్ ముందు వికెట్ల కోసం వేడుకుంటూ కనిపించారు. జింబాబ్వే తరఫున, కెప్టెన్ సికందర్ రజా కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సికందర్ రజా 309.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు, తదివానాషే మరుమాని 19 బంతుల్లో 62 పరుగులు చేశాడు. తదివానాషే మరుమాని 326.31 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, క్లైవ్ మదండే 17 బంతుల్లో 53 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్లైవ్ మదండే 311.76 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 3 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జాంబియా జట్టు 14.4 ఓవర్లలో కేవలం 54 పరుగులకే కుప్పకూలింది. ఆ విధంగా, జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. జింబాబ్వే తరఫున బ్రాండన్ మావుటా, రిచర్డ్ న్గారవా తలో 3 వికెట్లు పడగొట్టారు. వెస్లీ మాధేవెరే 2 వికెట్లు, ర్యాన్ బర్ల్ 1 వికెట్ తీశారు. జింబాబ్వే తరఫున కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సికందర్ రజా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



# కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్

ఆసియా కప్ 2025లో పాకిస్తాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్ కోసం భారత క్రికెట్ జట్టు కొత్త ఫీల్డింగ్ వ్యూహాన్ని అమలు చేయనుంది. ఈ వ్యూహం పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌లకు సవాల్‌గా మారుతుందని భావిస్తున్నారు. మైదానంలో ఖాళీలను తగ్గించుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి భారత క్రికెట్ జట్టు ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ కొత్త ఫీల్డింగ్ డ్రిల్ ను ప్రవేశపెట్టారని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక తెలిపింది. బ్యాటింగ్ నెట్స్ కు దూరంగా గోల్ పోస్ట్ పరిమాణంలో భద్రతా వల ఉన్న గోల్ కీపర్ డ్రిల్ లాంటిదని ఆ నివేదికలో పేర్కొన్నారు. ఈ డ్రిల్ లో కొత్త బంతులు ఉంటాయి. ఎందుకంటే, అవి వేగంగా ప్రయాణిస్తాయి. ప్రతి క్రీడాకారుడు ఐదు క్యాచ్ ల రెండు సెట్లను పూర్తి చేస్తూ తమ లక్ష్యాన్ని కాపాడుకోవాలి. ఈ డ్రిల్ లో ఆటగాళ్ళు గార్డ్ లను మార్చుకుంటూనే ఉన్నారు. హార్దిక్ పాండ్యా ఒక మిస్ తో, తరువాత ఒక బ్లైండర్ తో ఈ డ్రిల్ ను ప్రారంభించాడు. హార్దిక్ తన కోటాను పూర్తి చేయడానికి మరో అద్భుతమైన క్యాచ్ తీసుకున్నాడు. అతని ప్రయత్నం శివం దుబేను కూడా ఆకట్టుకుంది. శుభ్‌మాన్ గిల్, రింకు సింగ్ తర్వాతి స్థానాల్లో నిలిచారు. గిల్ నాలుగు పూర్తి స్థాయి క్యాచ్‌లు







పట్టాడు. ఫీల్డింగ్ కోచ్ నుంచి ప్రశంసలు కూడా పొందాడు. రింకు తన మొదటి సెట్‌లో ఇబ్బంది పడ్డాడు. కానీ, రెండవ సెట్‌లో గిల్ సహాయంతో తిరిగి పుంజుకున్నాడు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఇద్దరూ తమ తమ ప్రయత్నాలలో చాలా ఆకట్టుకున్నారు. ప్రాక్టీస్ లో జట్టును రెండు గ్రూపులుగా విభజించారు. వారికి మూడు లక్ష్యాలను ఛేధించడానికి ఛాన్స్ ఇచ్చారు. లక్ష్యాన్ని ఛేధించిన మొదటి వ్యక్తి శివం దుబే అయినప్పటికీ, చివరికి డ్రిల్ గెలిచింది రింకు. ఆ తరువాత ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ అతనికి పతకాన్ని ప్రదానం చేశాడు. అంతకుముందు, భారత కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లె రౌక్స్ బ్రోంకో టెస్ట్ గురించి మాట్లాడారు.బీసీసీఐ వీడియోలో రౌక్స్ మాట్లాడుతూ, "ఈరోజు మేం చేసిన పరుగు బ్రోంకో పరుగు. ఇది కొత్త పరుగు లేదా కొలత కాదు. ఇది వివిధ క్రీడా కోడ్‌లలో సంవత్సరాలుగా ఉంది. ఇది మేం జట్టు వాతావరణంలో తాజాగా ప్రవేశపెట్టాం. ఇది రెండు రెట్లు ఉపయోగపడుతుంది. "ఇది ఒక ఫీల్డ్ టెస్ట్. మేం దీన్ని ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రదేశంలోనైనా, ఏ మైదానంలోనైనా చేయవచ్చు. ఇది ఆటగాళ్లు కొన్నిసార్లు తమను తాము అంచనా వేసుకోవడానికి అనుమతిస్తుంది. కాబట్టి ఇది చాలా క్రియాత్మక పరీక్ష, ఏ ప్రదేశంలోనైనా చేయవచ్చు" అని ఆయన జోడించారు.

# బీసీసీఐ అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ..?

భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నూతన అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ బాధ్యతలు చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న రోజర్ బిన్నీ పదవి కాలం త్వరలో ముగియనుంది. దాంతో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను బీసీసీఐ చేపట్టింది. మరో రెండు వారాల్లో బీసీసీఐ సర్వసభ్య సమావేశం జరగనుంది.ఈ సమావేశంలోనే ఎలాంటి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్స్ మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది.సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది.



ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. బీసీసీఐ నయా అధ్యక్షుడి రేసులో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఉన్నారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ కార్యాలయం ఖండించింది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తి లేదని స్పష్టం చేసింది.అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రస్తుతం హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో భజ్జీని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది.ఒకవేళ హర్భజన్ సింగ్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైతే.. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత మరో వరల్డ్ కప్ విజేతకు ఈ అవకాశం వచ్చినట్లు అవుతుంది. హర్భజన్ సింగ్ టీమిండియా గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచి జట్లలో సభ్యుడు.హర్భజన్ సింగ్‌తో పాటు బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్, 63 ఏళ్ల కిరణ్ మోరె కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వెస్ట్ జోన్‌కు చెందిన వారికి ఈ సారి అధ్యక్షుడిగా అవకాశం దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆయన సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. 2019లో యూఎస్ క్రికెట్‌కు తాత్కలిక కోచ్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బోర్డు సభ్యులు కూడా సచిన్ టెండూల్కర్ పట్ల ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ టెండూల్కర్ కార్యాలయం ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తిగా లేరని స్పష్టం చేసింది. ఈ మేరకు సచిన్ టెండూల్కర్‌కు చెందిన ఎస్ఆర్‌టీ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ఓ ప్రకటనను విడుదల చేసింది.'బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో సచిన్ టెండూల్కర్ ఉన్నారని, నామినేట్ అయ్యారని జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. బీసీసీఐలోని ఏ పదవిపై సచిన్ టెండూల్కర్‌కు ఆసక్తి లేదు. నిరాధారమైన ఊహాగానాలకు ప్రాధాన్యత ఇవ్వద్దని అందర్నీ కోరుతున్నాం.'అని ఆ ప్రకటనలో పేర్కొంది.సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనుంది. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది. సౌరవ్



గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. భారత క్రికెట్ ముఖచిత్రంగా ఎదిగిన సచిన్ టెండూల్కర్.. వరల్డ్ బెస్ట్ బ్యాటర్‌గా గుర్తింపు పొందారు. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో సచిన్ 200 టెస్టులు ఆడి 15921 పరుగులు చేశాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 463 వన్డేల్లో 18426 పరుగులు చేసిన సచిన్.. ఒకే ఒక్క టీ20లో 10 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకున్నాడు. 2015-19 మధ్య బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సచిన్ సేవలందించాడు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**నకిరేకల్, 15 సెప్టెంబర్ 2025 ( అక్షర కలం ):**

పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శనివారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియెజకవర్గ పరిధిలోని కేతేపల్లి, నకిరేకల్, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన 207 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహయనిధి కింద మంజూర్కైన 73 లక్షల 65 వేల రూపాయల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక గొప్ప వరంలాంటిదని కితాబిచ్చారు. అపదలోఉన్న నీరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. కష్టకాలంలో ఆదుకున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ







## రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి

## రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) - 2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి సూచించారు.

**సూర్యాపేట సెప్టెంబర్ 15 (అక్షర కలం )**



సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) నుండి ఆదేశాలు అందిన వెంటనే ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్ని జిల్లాలు తగిన ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు తావులేకుండా ఈ ప్రక్రియ జరగాలన్నారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో సరిపోల్చుకోవాలని, ఎస్.ఐ.ఆర్ నిర్వహణలో భాగంగా సూపర్వైజర్లు, బి.ఎల్.ఓలకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ సంబంధిత ఆర్డీవోలతో సమీక్ష నిర్వహించారు . 2002లో ఉన్న నియోజకవర్గాల గ్రామాల వివరాలను, ప్రస్తుతం (2025) నియోజకవర్గాల వారీగా ఉన్న రెవెన్యూ గ్రామాల వివరాలతో సమన్వయం చేయాలని సూచించారు. మ్యాపింగ్‌ను పకడ్బందీగా పూర్తి చేయాలని, రెవెన్యూ మ్యాప్‌ను శుక్రవారం లోపు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనా రాయణ, శ్రీనివాసులు, ఎలక్షన్స్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు పాల్గొన్నారు.

# బీహార్ సర్ ప్రక్రియపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

## చట్టబద్ధత లోపిస్తే మొత్తం ప్రక్రియను రద్దు చేస్తాం

## కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీం ధర్మాసనం హెచ్చరిక

**న్యూఢిల్లీ**

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా జరిగితే మొత్తం సర్ పక్రియను రద్దు చేస్తామని ఈసీని హెచ్చరించింది. సర్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సర్ పక్రియపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.రాజ్యాంగబద్ధ సంస్థ అయినా ఎన్నికల సంఘం బీహార్ సర్ పక్రియలో చట్టం, తప్పనిసరి నియమాలను పాటిస్తుందని తాము భావిస్తున్నామని ధర్మాసనం అభిప్రాయం వ్యక్తం చేసింది. బీహార్ సర్ పక్రియపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని.. తుది తీర్పు దేశవ్యాప్త సర్ ప్రక్రియకు వర్తిస్తుందని పేర్కొంది. బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల కమిషన్ అనుసరించిన పద్ధతిలో ఏదైనా చట్టవిరుద్ధంగా కనిపిస్తే మొత్తం 'ఎస్ఐఆర్'ను రద్దు చేస్తామని సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌ను హెచ్చరించింది. అయితే రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణలో సరైన నిబంధనలను పాటించిందని భావిస్తున్నట్లు- పేర్కొంది. బిహార్‌లో ఈసీ చేపట్టిన ఓటరు జాబితా సర్వేకు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యాన్ని విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం ఈ విషయంపై తాము అసంపూర్తి అభిప్రాయాలు వెల్లడించలేమని..అక్టోబర్ 7న తుది వాదనలు విన్న తర్వాత తీర్పును వెలువరిస్తామని అత్యున్నత న్యాయస్తానం స్పష్టం చేసింది. బిహార్ సమగ్ర ప్రత్యేక సవరణలో ఆధార్‌ను కూడా కచ్చితంగా గుర్తింపు కార్డుగా పరిగణించాలని ఇటీవల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌కు మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ముందస్తు సూచనలు ఉన్నప్పటికీ ఎన్నికల అధికారులు ఆధార్‌ను గుర్తింపు కార్డుగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో న్యాయస్థానం ఎన్నికల కమిషన్ చూపిస్తున్న అభ్యంతరాలను తోసిపుచ్చింది. ఆధార్ పౌరసత్వాన్ని నిరూపించలేక పోయినప్పటికీ.. అది ప్రజల గుర్తింపుకు చట్టబద్ధమైన రుజువుగా మిగిలిపోయిందని స్పష్టం చేసింది. కాగా బిహార్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటరు జాబితాల 'ప్రత్యేక సమగ్ర సవరణ' పేరిట భాజపాతో కలిసి ఓట్ల చోరీకి ప్రయత్నిస్తోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. గత కొన్నేళ్లుగా దేశంలో జరుగుతున్న అన్ని ఎన్నికల్లో ఇదే విధంగా ఓట్ల చోరీ జరిగిందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయంలో ఆధారాలను ప్రజలముందుకు తీసుకువచ్చామని..త్వరలో మరిన్ని ఆధారాలతో ఈసీ చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను బయటపెడతామని హెచ్చరించారు.

# అకాల వర్షంతో మక్త భూపతిపూర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న కలెక్టర్...





## - వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్...

**మెదక్, సెప్టెంబర్ 15 (అక్షర కలం):-**





వర్షాలకు దెబ్బతిన్న మక్త భూపతిపూర్ బ్రిడ్జ్ సైడ్ డ్యామేజ్, మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్లు పనులను తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా పునరుద్ధరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ముక్త భూపతిపూర్ గ్రామంలో ఇరిగేషన్ చెరువు మరమ్మతు గురి అయిన చెరువును పరిశీలించారు అనంతరం మెదక్ మున్సిపాలిటీ రైల్వే స్టేషన్ బ్యాక్ సైడ్ నాలుగో వార్డ్ లో వర్షాలు కారణంగా దెబ్బతిన్న సీసీ రోడ్లను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు ముక్త భూపతిపూర్ గ్రామంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన బ్రిడ్జి సైడ్ డామేజ్ మరమ్మత్తు పనులను , మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ వర్షాల కారణంగా డంప్ యార్డ్ వద్ద దెబ్బతిన్న సిసి రోడ్లను తాత్కాలిక మరమ్మతుల ద్వారా పునరుద్ధరించాలని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ నరసింహులు, మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి .ఈ మహేష్, ఏఈ నితిన్, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో దారుణం

## కాంపౌండ్ వాల్ కూలి

## విద్యార్థి దుర్మరణం

**కర్నూలు,**

కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. కవ్వాడి వీధిలోని ఓ ప్రైవేటు- పాఠశాల గోడ కూలి విద్యార్థి మరణించాడు. వివరాల్లోకి వెళ్తే.. పాతబస్తీలోని కీర్తి ఇంగ్లీస్ మీడియం స్కూల్‌లో రాఖీబ్ (5) ఒకటో తరగతి చదువుతున్నాడు. సోమవారం నాడు అతను స్కూల్‌కు ఆలస్యంగా వచ్చాడు. రాఖీబ్‌తో పాటు- ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను టీచర్ క్లాస్ బయట కాంపౌండ్ వాల్‌వద్ద నిల్చోబెట్టారు. ఈ క్రమంలో శిథిలావస్థలో ఉన్న కాంపౌండ్ గోడ కూలి విద్యార్థులపై పడింది. ఈ ఘటనలో రాఖీబ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఐదుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. ప్రైవేటు స్కూల్ గోడకూలి విద్యార్థి మరణించడం పట్ల మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కర్నూలు జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రైవేటు- స్కూళ్లలో భద్రతా ప్రమాణాల విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి బాలుడి కుటుంబానికి న్యాయం చేస్తానని స్పష్టం చేశారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకీలక ఆదేశాలు

పలు సవరణల్లో ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు
చట్టసవరణను నిలిపివేయాలన్న పిటిషన్లపై విచారణ
న్యూఢిల్లీ,

వక్ఫ్ సవరణచట్టం-2025 లో కీలక ప్రొవిజన్‌ను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కనీసం ఐదేళ్లపాటు- ఇస్లాంను అనుసరించిన వ్యక్తి మాత్రమే ఆస్తిని వక్ఫ్ చేయడానికి అవకాశం ఉంటుందన్న దానిని నిలిపివేసింది. ఒక వ్యక్తి ఇస్లాంను అనుసరిస్తున్నట్లు- నిర్ణయించేలా నిబంధనలు తయారుచేసేవరకు ఇది అమల్లో ఉండదని చెప్పింది. అదే సమయంలో వక్ఫ్(సవరణ)చట్టం-2025పై మొత్తంగా స్టే విధించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. కొన్ని సెక్షన్లకు మాత్రం కొంత రక్షణ అవసరమని వ్యాఖ్యానించింది. వక్ఫ్ బోర్డులో ముస్లిం సభ్యుల సంఖ్య కచ్చితంగా మెజార్టీలో ఉండాలని కోర్టు పేర్కొంది. బోర్డ్ లేదా కౌన్సిల్‌లో అత్యధికంగా ముగ్గురు లేదా నలుగురు ముస్లిమేతర సభ్యులు ఉండాలని చెప్పింది. ఇక చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ముస్లిమే ఉండటం మంచిదని పేర్కొంది. ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) చట్టం-2025ను పూర్తిగా నిలిపివేయాలని దాదాపు 100కు పైగా పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలయ్యాయి. ముస్లింల ఆస్తిని మెల్లగా లాగేసుకొనేందుకే అని వీటిల్లో ఆరోపించాయి. ఇక కేంద్రం మాత్రం పబ్లిక్, ప్రైవేటు- ఆక్రణలకు గురికాకుండా రక్షించడానికి అని వాదించింది. వాస్తవానికి ఈ కేసు ఏప్రిల్‌లో పార్లమెంట్ ఈ బిల్లును క్లియర్ చేసిన గంటల్లోనే సుప్రీంకోర్టుకు చేరింది. ముఖ్యంగా కోర్టులతో వక్ఫ్ ఆస్తిగా గుర్తించినవి, వ్యక్తులు, డీడ్ల ఆధారంగా వక్ఫ్ అయిన ఆస్తుల డీనోటిఫై అధికారాలను దీనిలో ప్రశ్నించారు.

# సిఎం రేవంత్‌తో యూఎస్ కాన్సూల్ జనరల్ విలయమ్స్ భేటీ

**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యూఎస్ కాన్సులేట్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, తదితర అంశాలను వీరు చర్చించారు. ఇఈవలే విలియమ్స్ హైదరాబాద్ కాన్సూల్జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు.





# ప్రేమతో దెయ్యం

బి.గణేశ్, బద్దెల శ్రీనివాస్, నవ్యశ్రీ లీడ్ రోల్స్ చేసిన చిత్రం 'ప్రేమతో దెయ్యం'. బి.కె.ఎస్ దర్శకుడు. బి.కుమారస్వామి నిర్మాత. చిత్ర నిర్మాణం తుదిదశకు చేరుకున్నది. ఈ సందర్భంగా సినీ ప్రముఖుల సమక్షంలో ట్రైలర్‌ని విడుదల చేశారు. అతిథులుగా విచ్చేసిన టి.ప్రసన్నకుమార్, అనుపమారెడ్డి, సముద్ర, శివనాగు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ కలిసి ఈ ట్రైలర్‌ని విడుదల చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. అందర్నీ ఆకట్టుకునే కథ, కథనాలతో ఈ చిత్రం రూపొందిందని దర్శకుడు చెప్పారు. మనసుల్ని కదిలించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: శేఖర్, సంగీతం: సి.హెచ్.అమ్మపాండు, నిర్మాణం: శ్రీలక్ష్మీ హనుమ శివపార్వతి.



# ఆ సినిమా వలన చాలా నష్టపోయాను.. ఆవేదన వ్యక్తం చేసిన అమీర్ ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ కెరీర్‌లో అతిపెద్ద ఫ్లాప్‌గా లాల్ సింగ్ చద్దా నిలిచిన విషయం తెలిసిందే. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా భారీ నష్టాలను మిగిల్చి, అమీర్‌ను తీవ్రంగా బాధించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాతో తాను ఎదుర్కొన్న అనుభవాలను అమీర్ బయటపెట్టారు. అమీర్ వెల్లడించిన దాని ప్రకారం.. "దంగల్" సినిమా ఇండియాలో 385 కోట్ల వసూళ్లు రాబట్టింది. లాల్ సింగ్ చద్దాకి కనీసం 100 కోట్లు వస్తుందని ఆశపడ్డారను. కానీ, సినిమా రిలీజ్ అయ్యాక ఫస్ట్ షోకే నెగటివ్ టాక్ రావడం, థియేటర్ల వద్ద ఖాళీ కుర్చీలు కనిపించడం ఆయనను షాక్‌కి గురిచేసిందట. చివరికి ఈ సినిమా వల్ల దాదాపు 200 కోట్ల రూపాయల నష్టం వచ్చిందని అమీర్ తెలిపారు. ఈ సినిమా ద్వారా నాగచైతన్య హిందీలో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తెలుగు ప్రేక్షకుల్లో నూ మంచి ఆసక్తి ఉండటంతో చిరంజీవి వంటి ప్రముఖులకు ప్రీమియర్ షో వేయడంతో మూవీకి తెలుగులోను గట్టి ప్రచారమే జరిగింది. అయినప్పటికీ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. అమీర్ నటనపైనా విమర్శలు వెల్లువెత్తాయి.



# అక్టోబర్ నుంచి అబుదాబిలో యాక్షన్

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్‌తో కూడిన ఓ భారీ యాక్షన్ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రతిష్టాత్మక పానిండియా చిత్రం ఇప్పటికే 50రోజుల షూటింగ్ పూర్తి చేసుకున్నది. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన తాజా అప్టేట్ ఏంటంటే.. ఈ చిత్రబృందం వీఎఫ్ఎక్స్ పనుల నిమిత్తం అమెరికాకు బయలుదేరింది. కథరీత్యా ఇందులో భారీ వీఎఫ్ఎక్స్ అవసరం. దీని కోసం హాలీవుడ్ నిపుణులు పనిచేయనున్నారు. ఈ సినిమా నెక్స్ట్ షెడ్యూల్ అక్టోబర్ నుంచి మొదలు కానున్నదని, అబుదాబిలోని లివా ఒయాసిస్‌లో జరిగే ఈ షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తారని, ఈ షెడ్యూల్‌లో కథానాయిక దీపిక పదుకొణ్ కూడా జాయిన్ అవుతారని సమాచారం. 600కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియాలో సినిమాలో రష్మిక మందన్నా, మృణాళ్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపిస్తారట. సన్ నెట్‌వర్క్ పతాకంపై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.



# దక్ష.. ఓ ఘోరమైన కుట్ర

'ఈ సినిమాకు పనిచేసిన ప్రతి ఒక్కరూ ప్రాణం పెట్టి పనిచేశారు. ఈ కథలో నాన్నగారి ఇమేజ్‌కు తగినట్టు పర్‌ఫెక్ట్ క్యారెక్టర్ ఉంది. అందుకే ఆయన్ను అడిగాం. సముద్రఖని, సిద్ధిక్, విశ్వంత్, చిత్రాశుక్లా ఇలా పాన్ ఇండియా వైజ్‌లో ప్రతి భాషకూ చెందిన నటులు ఇందులో ఉన్నారు. ఈ సినిమా విషయంలో తమ్ముడు మనోజ్ సహకారం మరిచిపోలేను. అందరికీ నచ్చేలా 'దక్ష' సినిమా ఉంటుంది. అమితాబ్ 'పీకూ' లాంటి సినిమాను నాన్నగారితో చేయాలని ఉంది. త్వరలోనే ఆ కోరిక తీర్చుకుంటా.' అన్నారు మంచు లక్ష్మీ ప్రసన్న. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'దక్ష %-% ది డెడ్‌లీ కాన్‌స్పిరసీ'. డా.మో హన్‌బాబు కీలక పాత్ర పోషించారు. తండ్రీకూతుళ్లు మో హన్‌బాబు, మంచు లక్ష్మి కలిసి నటించిన తొలి సినిమా ఇదే కావడం విశేషం.





# ఇది నా జీవితకాల జ్ఞాపకం

సినిమా అప్‌డేట్‌లు దర్శక, నిర్మాతలు ఇవ్వడం పరిపాటి. కానీ ఈ మధ్య కథానాయికలు తొందరపడిపోతున్నారు. దర్శక, నిర్మాతల కంటే ముందుగానే తమ సోషల్ మీడియా ద్వారా అప్‌డేట్లు ఇచ్చేస్తున్నారు. కథానాయిక రాశీఖన్నా తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన తాజా ఫొటో ఇప్పుడు అలాంటి దుమారమే రేపింది. పవన్‌కల్యాణ్ స్వయంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' లొకేషన్‌లో తీసిన సెల్ఫీ ఇది. ఇందులో ఆయన చెంతనే రాశీఖన్నా నవ్వులు చిందిస్తూ ఉన్నారు.వెనుక నిర్మాతలు చిత్ర బృందం కనిపిస్తున్నారు. ఈ ఫొటోతో పాటు 'ఈ క్షణాలను లైఫ్ టైమ్ మెమొరీగా గుర్తుంచుకుంటా' అంటూ ఓ కామెంట్‌ను కూడా జత చేసింది రాశీఖన్నా. 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌ను పవన్ ఓ వారంలో ముగించేయనున్నారంటూ గతంలో వార్తలొచ్చాయి. ఆధారంగా వార్తలు రాసేస్తున్నారు.

## ఘనంగా హిందీ దివస్



చిట్యాల: అక్షర కలం (ప్రతినిధి)

స్వసంత్ర ఉద్యమంలో భారతావనిని ఏకతాటిపై నడిపించడానికి హిందీ భాష ఎంతో దోహద పడిందని చిట్యాల ప్రభుత్వ జిల్లా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బి సుశీల పేర్కొన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో హిందీ భాష దినోత్సవాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు జాతీయ జెండాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్, ఏ పద్మజ, కోణం శ్రీనివాస్, జి ఇందిర, ఎన్ సైదులు, సిహెచ్ ప్రసన్న, జి శైలజ, మంజుల, ఎం జానకి, సరళ సాదిక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత



చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం నాడు ఆ గ్రామానికి చెందిన గంట్ల రామ్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులైన గంట్ల నరేందర్ రెడ్డి,గంట్ల సురేందర్ రెడ్డి 15వేల రూపాయల ఆర్థిక సహాయంతో స్పోర్ట్స్ యూనిఫాములను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లుకెంధర్ రెడ్డి, లచ్చిరెడ్డి, కందిమల్ల యశోద రెడ్డి, విజయలక్ష్మి, సంతోష, బ్రహ్మయ్య, యాదగిరి రెడ్డి, వెంకటేష్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి :

ఎదుళ్ల ఎల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు :

అందుగుల శ్రీను వీహెచ్పీఎస్ కొండమల్లేపల్లి మండల ఇన్చార్జి ఆధ్వర్యంలో.



అక్షర కలం,కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోవికలాంగుల పెన్షన్ 4000 రూపాయల నుండి 6000 రూపాయలు పెంచాలని నేత గీత బీడీ కార్మికులు వితంతువులు వృద్ధులు ఒంటరి మహిళలకు 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని కండరాల క్షీణత కలిగినటువంటి వాళ్లకు 15 వేల రూపాయలు పెంచాలని దరఖాస్తు చేసుకున్న వాళ్లకు కొత్త పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి పిలుపుమేరకు ఎమ్మార్వో కార్యాలయం ముట్టడించడం జరిగినది.ఈ కార్యక్రమంలో చింతకుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఓసుకుల శ్రీను మాదిగ, వస్కుల యాదయ్య ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి టౌన్ అధ్యక్షులు వసుకుల ఇద్దయ్య మాదిగ,అందుగుల జానయ్య మాదిగ, వసుకుల బాలకృష్ణ మాదిగ, ఎలిమినేటి అజయ్ మాదిగ, అందుగుల శ్రీను మాదిగ, పంది అంజయ్య మాదిగ దాసరి వెంకటయ్య యాదవ్, బొంత సత్తయ్య, మరియు వివిధ గ్రామాల వికలాంగులు, వృద్ధులు,ఒంటరి మహిళలు, దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఈనెల 17 నిర్వహించనున్న "తెలంగాణ ప్రజాపాలన దినోత్సవానికి" అన్ని ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



నల్లగొండ,సెప్టెంబర్,15 ((అక్షర కలం )

ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సోమవారం సాయంత్రం ఆమె జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు వారి శాఖల ప్రగతికి సంబంధించిన వివరాలను తక్షణమే సిపిఓకు పంపించాలని చెప్పారు. వేడుకలు నిర్వహించే పరేడ్ గ్రౌండ్లో డయాస్, తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, లైటింగ్, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సీటింగ్, వేడుకలకు ప్రముఖులను ఆహ్వానించడం, ఇన్విటేషన్ కార్డ్స్, తదితర అన్ని పనులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే ప్రారంభించాలన్నారు. సమయం తక్కువగా ఉన్నందున మంగళవారం నాటికి అన్ని పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. జిల్లా అధికారులందరూ వారి సిబ్బందితో సహా వేడుకలకు హాజరుకావాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులు విద్యార్థులను వేడుకలకు తీసుకురావాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,జిల్లా అధికారులు, నల్గొండ ఆర్ డి ఓ , మున్సిపల్ కమిషనర్, తదితరులు ఈ టెలికాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

అక్రిడిటేషన్ పాలసీపై యాక్షన్ ప్లాన్

జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



అక్షర కలం/ హైదరాబాద్:

ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డ్ లు అందేలా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో హోమ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్తా, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ%ఎ%పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్టుల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటుందని, ఇందుకోసం హై పవర్ కమిటీని కూడా పునరుద్దరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలో 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జి.ఓ. జారీచేసిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆ ఊసే ఎత్తలేదని విమర్శించారు. అలాగే, జర్నలిస్టుల జీత భత్యాలకు సంబంధించి త్రైపాక్షిక కమిటీని కూడా పునరుద్దరిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల హెల్త్ పాలసీపై సమగ్రంగా చర్చించామని, ఇన్సూరెన్స్ పాలసీలో ఏది జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉంటుందో అనే అంశంపై ఆరోగ్యశ్రీ విభాగంతో కలిసి లోతైన అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. అక్రిడిటేషన్ పాలసీపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జర్నలిస్టుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను తక్షణమే రూపొందించాలని అధికారులకు సూచించారు. జర్నలిస్టులకు అవార్డులను పునరుద్దరించాలని ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి పట్ల మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ సి.ఇ.ఓ. ఉదయ్ కుమా ర్, కార్మిక శాఖ అడిషనల్ కమిషనర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిస్ట్ సైద్ధాంతిక నిబద్ధతకు నిదర్శనం నర్రా రమేష్

వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ నే మిన్నగా భావించిన నేత

ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సంస్మరణ సభలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

మార్క్సిజం సైద్ధాంతిక నిబద్ధత తో జీవితాంతం పనిచేసిన నేత నర్రా రమేష్ అని, వ్యక్తి గత జీవితం కన్నా పార్టీ ప్రయోజనాలకే పెద్దపీట వేశారని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ సంస్మరణ సభ ఆదివారం ఖమ్మంలోని మంచికంటి భవన్ లో ఆ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు పోతినేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి,యువజన,ప్రజా నాట్యమండలి లో ఏ రంగంలో ఉన్నా, ఏ బాధ్యత లో ఉన్నా చివరి వరకు ఓపికగా ఉండి ఫలితాన్ని సాధించే వారని అన్నారు. ఆనాడు దేశంలో విచ్ఛిన్నకర ఉద్యమాలు వచ్చినప్పుడు వాటికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువజనులను సమీకరించడంతో పాటు ఎస్.ఎఫ్ ఐ, డివైఎఫ్ఐ ల బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆనాడు జిల్లాలో డీ వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో 2800 వయోజన విద్యా పాఠశాలలు నిర్వహించడం లో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఖమ్మం ఉద్యమాల్లో ప్రతీ దానిలో తన పాత్ర ఉందని అన్నారు. ఆనాడు ఖమ్మం మున్సిపాలిటీ ఎన్నికల్లో పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి ఛైర్మన్ స్థానాన్ని గెలుపొందటం లో ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ ఏది నిర్ణయిస్తే దానికి కట్టుబడి పనిచేసిన వ్యక్తి నర్రా రమేష్ అని తెలిపారు. కౌన్సిలర్ గా ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం దేశం లో చోటు చేసుకుంటున్న మార్పులు, పరిణామాల నేపథ్యంలో నర్రా రమేష్ లాంటి వ్యక్తులు పార్టీ కి అవసరమని, నిబద్ధత కలిగిన నేత మరణించడం పార్టీకి తీరని లోటు, ఆయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.బిఉద్యమంలో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్ బిసీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మార్క్సిస్టు ఉద్యమాల్లో బహుముఖ పాత్ర పోషించిన వ్యక్తి నర్రా రమేష్ అని సీపీయం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.పార్టీ నాయకుడిగా కార్యకర్తలను తయారు చేయడం లో, స్టడీ సర్కిల్ లు, క్లాసులు బోధించడంలో మంచి దిట్ట అని అన్నారు.రెండు పర్యాయాలు కౌన్సిలర్ గా పనిచేసినా ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజల సమస్యల పరిష్కారానికే పని చేశారన్నారు. 40 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ఓటమిలకు కుంగ కుండా , గెలుపు లకు పొంగకుండా చివరివరకు మార్క్సిస్టు గానే ఉన్న గొప్ప నాయకుడని అన్నారు. అటువంటి రమేష్ ను ఆదర్శం గా తీసుకొని నేటి తరం పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భారతి, బండి రమేష్, బండి పద్మా, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనువాసురావు, సుబ్బారావు , %హీూ% జబ్బర్, %ూఖ% మీరా సాహిబ్, దొంగల తిరుపతిరావు, %ూ% నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనువాసురావు, %ూఖ% నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన , యర్రా గోపి, బండారు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక:

చిట్యాల: అక్షర కలం, ప్రతినిధి

చిట్యాల మండలం నూతన భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా సుక్క నరసింహ, కార్యదర్శిగా వడ్డేపల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా దోర్నాల సంజీవ, చిరునబోయిన గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా వలిగొండ పరమేష్, బాతరాజు గోపాల్, కోశాధికారిగా మాదరబోయిన వెంకన్న లతోపాటు మరో 8 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ కార్యక్రమానికి హాజరై నూతన కమిటీ కి అభినందనలు తెలిపి భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండ నరసింహ, జె సత్యనారాయణ, ఉప్పలపల్లి లింగస్వామి, ఎరసాని రాములు, పాపయ్య తదితరులు పాల్గొన్నారు..

## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్...- ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి....

కొల్చారం, సెప్టెంబర్ 15 (అక్షర కలం):-



అనారోగ్యంతో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నష్టపోయిన బాధితకుటుంబాలకు ప్రభుత్వం అందించే సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులు కొంత బాసటగా నిలుస్తాయని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామానికి చెందిన చెందిన బిట్ల నాగరాణి కి 48,00/నలభై ఎనిమిది వేల రూపాయల చెక్కుకు సోమవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లబ్ధిదారుల కుటుంబసభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఆర్ఎస్ శ్రేణులు దుర్గా రెడ్డి గుంజరి ప్రవీణ్ కుమార్, కాంతా రావు,వెంకటేష్ గౌడ్, రవితేజ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## శభాష్ భద్రాచలం పోలీస్

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి






ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా..ఆశ చూపించే తాయిలాలకు లొంగకుండా..నిబద్ధతతో..పీడిత వర్గాలకు బాసటగా..లా అండ్ ఆర్డర్ ప్రకారం నడుచుకుంటూ ..అవతలి వ్యక్తులు ఎంత వారైనా సరే లెక్కచేయకుండా.. రాజకీయ ఒత్తిళ్లకు కూడా తలొగ్గకుండా..బాధితురాలు చేసిన ఒకే ఒక ఫోన్ కాల్ తో నిందితుని అదుపులోకి తీసుకుని ఆ కామాంధుకుడు పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేసిన భద్రాచలం పోలీసులను అభినందించక తప్పదు...సిఐ నాగరాజు చార్జి తీసుకున్న తర్వాత అనేక మార్పులు భద్రాచలంలో చోటుచేసుకున్నాయి.. అనడానికి ఈ కేసే నిదర్శనం..

## నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థి జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపిక.



నల్లగొండ, సెప్టెంబర్ 15 (అక్షర కలం ):

నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), నల్గొండ బీఎస్సీ ఎంపీసీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎన్ మనోజ్ , తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించినటువంటి తైక్వాండో పోటీలలో అండర్ 73 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించాడు .త్వరలో జార?ండ్ రాష్ట్రంలోని రాంచీ పట్టణంలో జాతీయ తైక్వాండో అసోసియేషన్ వారు నిర్వహించే జాతీయస్థాయిలో టైక్వాండో పోటీలలో పాల్గొంటాడు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏ మల్లేశం, ఆధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## రబీ లోను యూరియాకు ఎటువంటి లోటుండదని, రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదు....నల్లగొండ ఎంపీ : కుందూర్ రఘువీర్ రెడ్డి.



నల్లగొండ,సెప్టెంబర్ 15 (అక్షర కలం )

మిర్యాలగూడ ఎమ్మెల్యే గన్మెన్ పాత్ర పై వచ్చిన ఆరోపణ లో బి ఆర్ఎస్ నాయకులది శవాలపై పే లాలేరుకునే విధంగా ఉందని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ప్రతి చిన్న విషయంపై రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు.ఈ ఘటనపై దర్యాప్తు చేయించాం.అధికారుల నివేదికలో నిజం లేదని తేలిందని చెప్పారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే ఆదేశానుసారమే కుక్కడం కు యూరియాను పంపించడం జరిగిందనీ ఆన్నారు.రబీ లోను యూరియాకు ఎటువంటి లోటుండదని,రైతులు కంగారు పడాల్సిన అవసరం లేదన్నారు. యూరియాను కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వనికి అందిస్తుంది. తెలంగాణలో కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా యూరియా సమస్య ఉందని,ఏపీలో చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో కుప్పంలోను రైతులు యూరియా కోసం రైతులు లైన్ కట్టారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సారధ్యంలో కట్టుదిట్టమైన పర్యవేక్షణలో యూరియా సరఫరా జరుగుతుందనీ ఎలాంటి అవకతవకలకు తావు లేదని పేర్కొన్నారు.యూరియా పై రాజకీయం చేయవద్దన,బిజెపి నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ఇప్పటికీ జిల్లాలో 90 శాతం యూరియా అందింది.అవకతవకలకు పాల్పడిన 6 మంది ఫెర్టిలైజర్ యజమానులపై అధికారులు కేసు నమోదు చేశారు.ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠినమైన చర్యలు చేపడతామని,పీడీ యాక్ట్ పెట్టేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సీజన్లో గత ప్రభుత్వం 57 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కొనుగోలు చేస్తే,మా ప్రభుత్వంలో 61వేల మెట్రిక్ టన్నుల యూరియా ను అందించాం.4 వేల మెట్రిక్ టన్నుల యూరియా ను అదనంగా పంపిణీ చేశాం.ఇంకా1300 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమండగా ,త్వరలో 600 మెట్రిక్ పనుల యూరియా ను అందిస్తాం అన్నారు.కాటన్,పాడి, కొనుగోలల్లో ఇటువంటి ఇబ్బందులు ఉండవని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని కోరారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియాను స్టాకు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన పీఎస్ఆర్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపిన "చల్లా కృష్ణ"

అక్షర కలం/ దానవాయిగూడెం:



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున సోమవారం ఆర్థిక సాయం అందజేసింది దానవాయిగూడెం 59వ డివిజన్లో 9 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది.కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, "చల్లా కృష్ణ" పిఎస్ఆర్ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన కార్మికులకు అండగా ఉంటాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి






కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసింది గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడానికి అని హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్స్ జేఏసీ ప్రశ్నించింది. గిరిజన కార్మికుల నోటి కాడ బువ్వ గుంజుకునే ప్రభుత్వ చర్యలను మానుకోవాలని డిమాండ్ చేస్తుంది. డైలీ వేజ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో అరవై నాలుగు ను ఔట్సోర్సింగ్ వర్కర్ల జీతాలు తగ్గించే జీవో ఐదువందల ఇరవై ఏడు ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేసింది నాలుగు రోజులుగా జరుగుతున్న డైలీ వేజ్ వర్కర్ల మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ల నిరవధిక సమ్మెలో భాగంగా ఐటీడీఏ కార్యాలయం ముందు అదే విధంగా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలి లేదా టైం స్కేల్ పరిధిలోకి తీసుకురావాలని అప్పటివరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని ఆరు నెలల బకాయి వేతనాలు చెల్లించే విధంగా తక్షణమే ట్రెజరీలకి ఆదేశాలు ఇవ్వాలని జేఏసీ జిల్లా నాయకులు కె. బ్రహ్మాచారి, బి.నాగేశ్వరరావు, డిమాండ్ చేశారు. అవుట్సోర్సింగ్ వర్కర్లకు జీవో అరవై ప్రకారంపదిహేను వేల ఆరు వందల వేతనం ఇవ్వాలని పది నెలల వేతన బకాయిలు తక్షణమే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు పోటీ కార్మికులను పెట్టి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జీతాలు ఇచ్చి భువన పెట్టండి లేదంటే జైలు కన్నా పంపండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ధర్నా వద్దకు ఐటిడిఏ డిడి వచ్చి చర్చలు జరిపినప్పటికీ కార్మికులు శాంతించలేదు ఐటిడిఎఫ్ఈఓ సైతం చర్చలు జరిపారు డైలీ వర్కర్లు ఔట్సోర్సింగ్ వర్కర్లవి న్యాయమైన సమస్యలే అయినప్పటికీ వాటి పరిష్కారం తన పరిధిలో లేదని ప్రభుత్వానికి తెలియజేస్తానని సమ్మె విరమించాలని ఐటీడీఏ పీవో జేఏసీ నాయకులను విజ్ఞప్తి చేశారు అందుకు జేఏసీ తిరస్కరించింది సమ్మె యధావిధిగా కొనసాగుతుందని రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం చర్చలు జరిపేందుకు ఐటిడిఏ పీవో చరువ తీసుకోవాలని జేఏసీ పిఓ గారిని కోరింది దీనిపై స్పందించిన ఐటీడీఏ పీవో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు యధావిధిగా సమ్మె కొనసాగించాలని జేఏసీ పిలుపునిచ్చింది ఐటిడిఏ కార్యాలయం నుండి భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ధర్నా వద్దకు వచ్చిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఫోన్ చేసి డైలీ వేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్ల సమస్యలను వివరించారు జీతాలు తగ్గించడం అన్యాయమని జీవో అరవై నాలుగు జీవో ఐదువందల ఇరవై ఏడు ను రద్దు చేయాలని ఎమ్మెల్యే మంత్రి కి విజ్ఞప్తి చేశారు రెండు మూడు రోజుల్లోనే ఈ సమస్యలపై సమావేశం నిర్వహించి పరిష్కారం చేస్తానని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఫోన్ లో హామీ ఇచ్చారు సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని జేఏసీ స్పష్టం చేసింది .గిరిజన కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు డైలీ వేజ్ వర్కర్ల ఐటిడిఏ ధర్నా వద్ద పాల్గొని సంఘీభావం తెలియజేశారు భూమి మీద మనిషి అనే వాడు అన్నం తినకుండా గాలి పీల్చుకొని బతకగలడా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మంత్రులు ఎమ్మెల్యేలు లక్షల్లో జీతాలు తీసుకుంటూ గిరిజన కార్మికుల జీతాలు తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు గిరిజన కార్మికుల నోటి కాడ భువన గుంజుకుని ప్రభుత్వ చర్యలు సరైనవి కావని తెలిపారు ఇందిరమ్మ రాజ్యం అంటే పదినెలలుగా గిరిజన కార్మికులను పస్తులతో ఉంచటమా అని ప్రశ్నించారు సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని సమ్మెకు అండగా సిపిఎం పార్టీ ఉంటుందని హామీ ఇచ్చారు పోటీ కార్మికులను పెడితే అడ్డుకుంటామని ఐటిడిఏ అధికారులు కూడా సమ్మెకు అండగా ఉండి ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రభుత్వ చర్యలను ఖండించారు చరిత్రలో మొట్టమొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వం చేయని విధంగా జీతాలు తగ్గించే దుర్మార్గపు నిర్ణయాన్ని తీసుకుందని విమర్శించారు ధరలు పెరుగుతుంటే జీతాలు ఎలా తగ్గిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు పది నెలలుగా గిరిజన కార్మికుల పస్తులు ఉంటుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని విమర్శించారు జీతాలు తగ్గించే జీవోలను తక్షణమే రద్దు చేయాలని వేతన భద్రత కల్పించాలని అందరినీ పర్మినెంట్ చేయాలని లేదంటే టైమ్ స్కేల్ పరిధిలోకి తీసుకురావాలని ఏజే రమేష్ డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ప్రత్యక్షంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే సమ్మె జరుగుతుందని తక్షణమే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఐ టి డి వద్ద జరిగిన సమ్మె ధర్నాకు కాంట్రాక్ట్ టీచర్స్ యూనియన్ నాయకులు పి.శ్రీనివాస్ ,రాజేష్, శ్రీను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కుంజా శ్రీను, వజ్జా సురేష్ మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ ఆశ్రమ పాఠశాలలో హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు హీరాలాల్ ఇస్లావత్ మంగీలాల్ కౌసల్య భద్రయ్య దాసు పాయం ముత్తయ్య స్వామి పండ మంగమ్మ నాగమణి రమణ చందా జలంధర్ జయ తిరుపతమ్మ స్వరూప ముసలయ్య నాగేశ్వరరావు మంది కార్మికులు పాల్గొన్నారు .

## నేషనల్ సైన్స్ సెమినార్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన త్రివేణి విద్యార్థి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:







విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం బెంగళూరు వారు నిర్వహించిన నేషనల్ సైన్స్ సెమినార్ 2025 లో త్రివేణి విద్యార్థి కే.వనిషారెడ్డి డిస్ట్రిక్ట్ సాయి లో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయింది. ఖమ్మం పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం పొందిన వనిషారెడ్డిని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ మండల్ విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ గారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఇనుముల వెంకటేశ్వర్లు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె రామారావు, జీవశాస్త్ర జిల్లా రిసోర్స్ పర్సన్ టి మాధవరావు మరియు హాజరైన ఉపాధ్యాయులు మొదలగువారు అభినందించారు త్రివేణి విద్యాసంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు చదువులోనే కాక జిల్లా, రాష్ట్ర ,జాతీయ, మరియు అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలలో మరియు సైన్స్ కి సంబంధించిన కాంపిటీషన్స్ లో ప్రతిభ చాటుతున్నారని తెలియజేశారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ ఆధారంగా అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి సంస్థల అధిపతి వై వెంకటేశ్వర రావు గారు సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా స్వప్న మరియు క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా ఇంజనీర్స్ డే...



నల్గొండ,సెప్టెంబర్ 1 5 (అక్షరకలం ):



మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నల్లగొండ క్రెడయ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే ను సోమవారం సముద్రా ఇన్ రెస్టారెంట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బండారు ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీర్లు ఆనాటి నుంచి ఈనాటి వరకు నైపుణ్యంతో కట్టిన ప్రాజెక్టులు, భవనాలు నేటి తరానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయని, ప్రాజెక్టుల ద్వారా రైతులు ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. ఇంజనీర్లు సమాజంలో కీలకమైన పాత్ర పోషిస్తారని వాళ్ళు గణితం, సైన్స్ సూత్రాలను ఉపయోగించి సమస్యలను పరిష్కరిస్తారు. దీనివల్ల మన దైనందిన జీవితం సులభం, సురక్షితం అవుతుందని ? ఇంజనీర్లు కొత్త పరికరాలు, యంత్రాలు, నిర్మాణాలను రూపొందిస్తారని. స్మార్ట్‌ఫోన్ల నుండి అంతరిక్ష నౌకల వరకు, ప్రతి ఆవిష్కరణ వెనుక ఇంజనీర్ల కృషి ఉంటుందని అన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే క్లిష్టమైన సమస్యలకు ఇంజనీర్లు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొంటూ కాలుష్యాన్ని తగ్గించడం, తాగునీటిని శుద్ధి చేయడం, రవాణా వ్యవస్థను మెరుగుపరచడం ?మౌలిక సదుపాయాల అభివృద్ధి: రోడ్లు, వంతెనలు, భవనాలు, ఆనకట్టలు వంటి మౌలిక సదుపాయాలను నిర్మించడంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇంజనీర్ నాంపల్లి మనోహర్ మున్సిపల్ ఏఈ దిలీప్ భార్గవ్, ఇంజనీర్లు ఏం రామారావు, అల్లి మల్లికార్జున్, ఆవుల శ్రీనివాస్, పృథ్వీరాజ్, బొడ్డుపల్లి సతీష్, అలుగుబెల్లి వేణుగోపాల్, మిట్టపల్లి సాయి సంతోష్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆమంచి రాజలింగం, దూదిపాల వెంకటరెడ్డి, సముద్రాల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,వంగాల అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

నల్లగొండ,సెప్టెంబర్ 15 (అక్షర కలం ):

ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల నల్లగొండ నాలుగు యూనిట్ల ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరం 15-09-2025 సోమవారం చందనపల్లి లో . మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో సామాజిక సేవ అలవాటు చేసుకోవాలని, క్యాంప్ నిర్వహిస్తున్న గ్రామము లో చెట్లు నాటడం యొక్క ప్రాధాన్యతను, స్కూల్స్ లో విద్యార్థుల సంఖ్య తక్కువ నమోదు కావడానికి కారణాలను తెలుసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఈ గ్రామంలోని సమస్యల పట్ల అవగాహన చేసుకొని వాటి పరిష్కార దిశగా విద్యార్థినిలు పనిచేసి ఈ ఏడు రోజుల క్యాంపు దిగ్విజయం చేయాలని కోరారు. డాక్టర్ గన్ శ్యామ్ గారు మాట్లాడుతూ, విద్యార్థినిలకు ఈ క్యాంపు తమ జీవితంలో మరిచిపోలేని అనుభవం కావాలని, గ్రామ ప్రజలకు తమ వంతు సహాయంగా వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఎన్ని కష్టాలు ఉన్నా కూడా జీవితంలో వాటిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో 4 యూనిట్లు దత్తత గ్రామాలు అయిన చందనపల్లి, పెద్ద సూరారం, తిట్టకుంట, చిన్న సూరా రం %చీూ% వాలంటీర్లు పనిచేసి ప్రతి గ్రామంలో మాదకద్రవ్యాల నివారణ ర్యాలీలు, వనమహోత్సవం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించదలిచామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు పి పుష్పలత, డాక్టర్ ఏ వసంత, చైతన్య సుధా, డాక్టర్ ఏ దయా నంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చందనపల్లి ఎంపీయుపిఎస్ హెడ్మాస్టర్ శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు కళాశాల లైబ్రరియన్ రాజారామ్, అధ్యాపకులు రామ్ రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి....

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో ఉన్న వాటికి సంబంధించి పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యల వివరాలు అందించాలని, దీనిపై డిఆర్ఓ సమీక్ష చేయాలని అన్నారు. ఈఈ హౌసింగ్, డిఆర్డిఓ, డిపిఓ, డి.ఎం.హెచ్.ఓ, వివిధ శాఖల వద్ద పత్రికలలో వచ్చిన వ్యతిరేక వార్తలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన రిపోర్ట్ పెండింగ్ ఉన్నదని, వీటిని సకాలంలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గన్నవరం క్రాస్ రోడ్ లో గల రెబ్బవరం బస్టాండ్ ను ఆక్రమించారని, ఇట్టి ఆక్రమణలు తొలగించి బస్టాండ్ పునరుద్ధరించి ప్రయాణికులకు భరోసా కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైరా మండలం రెబ్బవరం, కొండకొడిమ, ఖానాపురం, గన్నవరం గ్రామాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వైరా మండలానికి చెందిన ఎస్. విద్యాసాగర్ సెమీ ఆర్ఫన్ స్టూడెంట్ కు ఎస్సి గురుకులంలో ఏడవ తరగతి సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కందుకూరు రెవెన్యూ గ్రామ రైతులు తాము వరుణ్ అగ్రిటెక్ కంపెనీ వారి బిపిటి 2782 వరి విత్తనాలు కొనుగోలు చేసి వరి పంట సాగు చేశామని, ఎకరానికి 25 వేల చొప్పున ఖర్చు అయిందని, కల్తీ విత్తనాలు రావడం వల్ల తమ శ్రమ వృధా అయ్యిందని, కల్తీ విత్తనాలు విక్రయించిన వరుణ్ అగ్రిటెక్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ విచారణ చేసి వెంటనే తగుచర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, కాంటింజెంట్, పార్ట్ టైం వర్కర్స్ యూనియన్ జె.ఏ.సి. తరపున తమకు పాత పద్ధతిలో జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు దరఖాస్తు సమర్పించగా పి.ఓ. ఐటిడిఏ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోనకల్ మండలం ఆళ్ళపాడు గ్రామానికి చెందిన మరీదు శ్రీను తనకు వచ్చే దివ్యాంగుల పెన్షన్ 3 సంవత్సరాలుగా ఆగిపోయిందని, తనకు పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డీవో కు రాస్తూ తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు..

# పోలీస్ ప్రజావాణి కార్యక్రమం...

**సూర్యాపేట,సెప్టెంబర్ 15 (అక్షరకలం ):**

పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ. కె నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఎస్పి గారు మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. మహిళల భద్రత పట్ల పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు, ఎవరైనా ఆకతాయిలు విద్యార్థినులను, మహిళలను వేదింపులకు గిరిచేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అన్నారు. కుటుంబ



తగాదాలు, భూమి సంభందించిన తగాదాలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి, భౌతిక దాడులకు పాల్పడి కేసులపాలు కావద్దు అని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

# తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో ఉద్యాన రంగంపై పర్యావరణ మార్పులపై జాతీయ సదస్సు

**హైదరాబాద్,సెప్టెంబర్ 15 (అక్షర కలం ):**



ఉద్యమరంగంపై పర్యావరణ మార్పులు, ప్రభావాలు, అనుసరణ, ఉపశమన వ్యూహాలు అనే అంశం పైన శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, తెలంగాణ ఉద్యాన శాఖ, బీహార్ లోని సమస్తిపూర్ లో గల రాజేంద్ర ప్రసాద్ సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, నాబార్డ్, హైదరాబాద్, భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సదస్సు సెప్టెంబర్ 18 నుండి 19 సెప్టెంబర్ వరకు సిద్దిపేట జిల్లా ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నిర్వహించబడుతుందని వైస్-ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానంగా "వాతావరణ మార్పు, తీవ్రతలు: ఉద్యాన పంటలు, వాటి పరాగ సంపర్కాలపై ప్రభావాలుబీ పంట నమూనాతో సహా ప్రభావ అంచనా కోసం పద్ధతులుబీ దుర్బలత్వం అనుసరణ, ఉపశమన వ్యూహాలు: వాతావరణ స్మార్ట్ ఉద్యానవన పద్ధతులను అవలంబించడంలో సామాజిక-ఆర్థిక పరిమితులు, బహుళ వాతావరణ ప్రమాదాలను ఎదుర్కోవడానికి రైతులకు సూచనలు అనే అంశంపై ప్రధానంగా మేథోమదన చర్చలు జరగనున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. విధాన నిర్ణేతలు, వాతావరణ శాస్త్రవేత్తలు, ప్రముఖ శాస్త్రవేత్తలు, దేశాలలోని పరిశోధకులు, విద్యావేత్తలు, %×జూా=, ×వీణ% అధికారులు, పరిశ్రమ నిపుణులు, రైతులు, భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి హాజరై, వాతావరణ మార్పుపై తాజా ఫలితాలను, రైతులకు సహాయపడే ఉపశమన వ్యూహాలను ప్రదర్శిస్తారు. ఉద్యాన - వాతావరణ మార్పులలో వివిధ ఆవిష్కరణలపై స్టాల్స్‌తో పాటు, సమావేశంలో ముఖ్య ఉపన్యాసం, ఆహ్వానించబడిన ప్రసంగాలు, మౌఖిక ప్రదర్శనలు, పోస్టర్లు ఉంటాయని డాక్టర్ రాజిరెడ్డి చెప్పారు.పర్యావరణ మార్పుల వల్ల భారతదేశంలో వార్షిక వ్యవసాయ నష్టాలు %ఖూవి 9-%10 బిలియన్ల అంచనా. భారతదేశంతో సహా దక్షిణాసియా ప్రాంతం ముఖ్యంగా కరువులు, వరదలు, వేడిగాలులు వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనలకు గురవుతుంది. ఉద్యానవన ఉత్పాదకతను గణనీయంగా దెబ్బతీస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు పండ్ల తోటలో దిగుబడి తగ్గిస్తాయి. ముఖ్యంగా కూరగాయల పంటలలో నీటి ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయి. పంట పెరుగుదల, దిగుబడి, నాణ్యతపై వాతావరణ మార్పుల ప్రభావాలపై వివరణాత్మక పరిశోధన అత్యవసరం. ఉద్యానవన పంటలపై వాతావరణ మార్పుల ప్రభావం, దాని అంచనా, పద్ధతిపరమైన అంశాలపై, వివిధ వాతావరణ ఒత్తిళ్లకు స్థిరమైన, స్థానికంగా అనుకూలీకరించదగిన పరిష్కారాలను రూపొందించడానికి దేశీయ, ఆధునిక జ్ఞాన వ్యవస్థలను ఏకీకృతం చేసే స్థితిస్థాపక వ్యవసాయ అవసరమని ఆయన తెలిపారు. ఇటువంటి అంశాలపై జాతీయ సదస్సులో కులంకశంగా నిపుణులు, మేధావులు ప్రణాళికలు, విధానపరమైన నిర్ణయాలపై చర్చలు జరపనున్నట్లు తెలిపారు.

# అక్రమ కేసులపై జర్నలిస్టుల నిరసన

### టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్లో నల్ల జెండాలతో ప్రదర్శన

### భారీగా హాజరైన విలేకరులు

### మద్దతుగా ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులపై ఖమ్మం జిల్లా జర్నలిస్టులు గళమెత్తారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని



ప్రశ్నిస్తూ నినాదాలతో హోరెత్తించారు. ఒక ప్రముఖ న్యూస్ ఛానెల్ జిల్లా బ్యూరో సాంబశివరావు, కెమెరామెన్ నాగరాజు పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఖమ్మం జెడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేశారు. టియుడబ్ల్యూజే టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనకు ఐజేయు నేతలు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలి రావడంతో ఖమ్మం జడ్పీ సెంటర్ నినాదాలతో దద్దరిల్లింది. జర్నలిస్ట్ సాంబశివరావుతో పాటు కెమెరామెన్ తమ విధుల్లో భాగంగా యూరియా కొరతపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట





ఆదినారాయణ, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రశ్నించారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపటమే జర్నలిస్టుల డ్యూటీ అని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని అవమానించేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నా యని మండిపడ్డారు. కావాలని, దురుద్దేశపూర్వకంగానే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రైతుతో తప్పుడు కేసు పెట్టించారని ఫైరయ్యారు. ప్రభుత్వం తప్పులుంటే సరిదిద్దుకోవాలి తప్పించి, వార్తను రిపోర్టు చేసిన విలేకరులపై కేసులు పెడతారా అని మండిపడ్డారు. సాంబశివరావు, నాగరాజు పై పెట్టిన కేసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఆందోళనలో పాల్గొన్న ఐజేయు నాయకులు..

టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో...టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరావు పాల్గొని ప్రసంగించారు.

### నల్ల జెండాలతో అంబేద్కర్ సెంటర్లో జర్నలిస్టులు నిరసన...

తొలుత సోమవారం ఉదయం జర్నలిస్టు సాంబశివరావుతో పాటు ఆ ఛానల్ కెమెరామెన్, మరో సహాయకుని పై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ ఖమ్మంలోని జిల్లా పరిషత్ (అంబేద్కర్) సెంటర్లో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నల్లజెండాలు చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ సెంటర్ వరకు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ దిన పత్రికలు, శాటిలైట్ చానళ్లకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, కేబుల్, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, శెట్టి రజనీకాంత్, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, దుంపల భాస్కర్, కలవకొలను హరీష్, మందటి వెంకటరమణ, మందుల ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఆర్టివి జిల్లా ఇన్చార్జి ఉదయ్, శేఖర్, టీఎస్ చక్రవర్తి, అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, కార్యదర్శి అశోక్, సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, సంతోష్, కాపర్తి నరేంద్ర, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వెంకటకృష్ణ, అంతోటి శ్రీనివాస్, జీవన్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఐజెయూ నేతలు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యం భూపాల్, మహేందర్, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, జిల్లా కోశాధికారి శివానంద, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, నగర ప్రెస్ క్లబ్ కార్యదర్శి శీలం శ్రీనివాస్, మీడియా ప్రతినిధులు శ్రీధర్, నారాయణ, సత్యనారాయణ, వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖులను సన్మానించిన టెంపుల్ ఈవో దామోదర్ రావు

**అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి**

శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన కార్య నిర్వహణ అధికారి కె.దామోదర్ రావు ఎం.ఎల్.ఎ.తెల్లం వెంకటరావు ని,పొదేం వీరయ్య ని,ఐటీడీఏ పీవో బి.రాహుల్ ని మరియు సబ్ కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్టని మర్యాదపూర్వకంగా కలసి చిరు సన్మానం చేసి వారికి స్వామివారి ప్రసాదం అందించుట జరిగినదిఈ సందర్భంగా రామాలయం అభివృద్ధి కొరకై మా యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు అందించడం జరుగుతుందని వారు హామీ ఇవ్వడం జరిగినది.



# సేవా కార్యకలాపాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న

# మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం

**విద్యా సంస్థలంటే కేవలం ఇటుకలు, నిర్మాణాలు కాదని, దార్శనికత, విలువలు శ్రేష్ఠత కోసం నిరంతర ప్రయత్నాల ద్వారా రూపొందించబడిన జీవన వ్యవస్థలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



**నల్లగొండ సెప్టెంబర్ 15 (అక్షర కలం ):**

సోమవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం లో ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ నాలుగవ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. ముందుగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద రాష్ట్ర గవర్నర్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్లు జె శ్రీనివాస్, నారాయణ






అమిత్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన నాలుగవ స్నాతకోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియం వద్ద మొక్కలు నాటారు. అనంతరం 22 మందికి పీహెచ్‌డి అవార్డులను, 57 మందికి గోల్డ్ మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ విద్యా రంగం, పరిశోధన, ఆవిష్కరణలు మరియు సేవా కార్యకలా పాలలో అద్భుతమైన పురోగతి సాధిస్తున్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గ్రామీణ వాతావరణంలో ఉంటూ తెలంగాణ అంతటా గ్రామాల నుండి ఎక్కువ మంది విద్యార్థులను ఆకర్షిస్తున్నదని అన్నారు. చాలా మంది మొదటి తరం అభ్యాసకులు, వారు సహజమైన ప్రతిబంధకాలతో ఇక్కడికి వచ్చి అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని అయినప్పటికీ, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారికి ఎదగడానికి ఒక పోషణ వేదికను నిరంతరం అందిస్తున్నదన్నారు. అడ్డంకులను అధిగమించి, బాధ్యతాయుతమైన, ఉత్పాదక మరియు విజయవంతమైన పౌరులుగా తమను తాము మార్చుకుంటున్నారని తెలిపారు. విద్యార్థుల హాజరును బలోపేతం చేయడం, హాస్టల్ మరియు క్యాంపస్ సౌకర్యాలను మెరుగుపరచడం, సమ్మిళిత అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడంపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విశ్వవిద్యాలయం చూపుతున్న దృష్టి లోతైన ప్రశంసలకు అర్హమైనదని, గ్రామీణ యువతను ఉద్ధరించడంలో మరియు సమాజంలో అర్థవంతమైన భాగస్వామ్యం కోసం వారిని సిద్ధం చేయడంలో యూనివర్సిటీ పాత్ర నిజంగా ప్రశంసనీయమని కొనియా డారు. ఒక దశాబ్దానికి పైగా, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతి నిర్మాణానికి గణనీయంగా దోహదపడిన గ్రాడ్యుయేట్లను తయారు చేస్తున్నదని, విశ్వవిద్యాలయాన్ని జాతీయ స్థాయి విద్యా సంస్థగా తీర్చిదిద్దడంలో బలమైన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌లను పెంపొందించడం కొనసాగించాలని మరియు వారి మద్దతును ఉపయోగించుకోవాలని అన్నారు. న్యాక్ అక్రెడిటేషన్ గుర్తింపులు యునివర్సిటీకి గౌరవాన్ని తీసుకురావడమే కాకుండా సంస్థ పెరుగుతున్న ప్రభావాన్ని కూడా ప్రతిబింబిస్తాయని అన్నారు. దేశ పురోగతి దాని గొప్ప వనరు - దాని మానవ ప్రతిభ యొక్క స్థిరమైన ఉపయోగంపై ఆధారపడి ఉంటుందని పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలు దీనికి కీలకమని అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సవాలుతో కూడిన సమయంలో, ముఖ్యంగా వ్యాక్సిన్ అభివృద్ధి మరియు ప్రపంచ ఆరోగ్య మద్దతులో భారతదేశం సాధించిన విజయాలు మన బలాన్ని ప్రదర్శించాయని, ప్రస్తుతం భారతదేశం బహుళ రంగాలలో రాణిస్తోందని, గ్రామీణ ప్రాంతాలతో సహా విశ్వవిద్యాలయాలు యువ మనస్సులను సృజనాత్మకత మరియు ఆవిష్కరణలతో పెంపొందిస్తాయి కాబట్టి ఇటువంటి విజయాలు సాధ్యమవుతాయని చెప్పారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించి ఐదు ట్రిలియన్ డాలర్ల మైలురాయి వైపు క్రమంగా ముందుకు సాగుతోందని త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అభివృద్ధి సమాజంలోని ప్రతి వర్గానికి చేరినప్పుడే ఈ పెరుగుదల అర్థవంతంగా ఉంటుందని, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వంటి విశ్వవిద్యాలయాలు సమ్మిళిత వృద్ధికి కీలకంగా మారుతుందని, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం ర్యాంక్ 2015లో 81వ స్థానంలో ఉండగా ఇటీవలి సంవత్సరాలలో 39వ స్థానానికి మెరుగుపడిందని గమనించడం సంతోషంగా ఉందని, ఈ పురోగతి పెరుగుతున్న ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు విద్యార్థులను కొత్త సాంకేతికతలకు, ముఖ్యంగా పరిశ్రమలు, విద్య మరియు ఉపాధిని పునర్నిర్మించడానికి సిద్ధంగా ఉన్న కృత్రిమ మేధస్సుకు సిద్ధం చేయాలని కోరారు. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా: "కలలు కనండి, కలలు ఆలోచనలుగా రూపాంతరం చెందుతాయి మరియు ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్నారు."ప్రతి ఒక్కరు వీటిని పాటించాలని సూచించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ బిఎస్ మూర్తి మాట్లాడుతూ దేశంలోని ప్రతి విశ్వవిద్యాలయం పరిశోధనలను ప్రోత్సహించాలని ఇంజనీరింగ్ విభాగంలో చేయూతనివ్వాలని అన్నారు ప్రతి విద్యార్థి




చదివే సబ్జెక్టులో డిగ్రీ తనకి ఇష్టమైన అంశంలో సైతం మరో డిగ్రీ సాధించాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని అన్నారు. ఇంజనీరింగ్ విద్య విద్యార్థులను ఉత్పాదకతవైపు అభివృద్ధి చేయడమే కాకుండా దేశ అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు నీకోసం మీరు పని చేయకుండా ప్రజల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి మాట్లాడారు. గవర్నర్ ఏ డి సి భవాని ప్రసాద్, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి దేవసేన, యూనివర్సిటీ అధ్యాపక బృందం, తదితరులు, ఈ కార్యక్రమానికి హాజరు కాగా, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తదితరులు ఉన్నారు.




# నల్గొండ జిల్లాను టీబి రహిత, మాదకద్రవ్య రహిత

# జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**నల్లగొండ,సెప్టెంబర్ 15 (అక్షర కలం )**

ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం అయన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవంలో పాల్గొన్న అనంతరం, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో జిల్లా అధికారులు, ప్రముఖ వ్యక్తులతో లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ముందుగా రాష్ట్ర గవర్నర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ...... నల్గొండ జిల్లాలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, జిల్లాలో వైటిపిఎస్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, విద్య ,జల్ జీవన్, ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకం, సమగ్ర శిక్ష అభియాన్, భవిత కేంద్రాలు గ్రామ సడక్ యోజన, టి బి ముక్త్ భారత్, ఆయుష్మాన్ భారత్ ,గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇండ్లు, ఆబ జన జాతీయ యోజన, ఆది కర్మయోగి అభియాన్, తదితర పథకాలపై లెక్కలతో సహా వివరించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ జిల్లాలో శాంతి భద్రతల పై వివరాలను తెలియజేశారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు లయన్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్, ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, వైద్యులు జయప్రకాశ్ రెడ్డి,సామాజిక కార్యకర్త సురేష్ గుప్తా, కవి సగర్ల సత్తయ్య,దుశ్చర్ల సత్యనారాయణ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కృష్ణ కాంత్ నాయక్, రైతు రాంరెడ్డి,పదవతరగతి జిల్లా టాపర్ విద్యార్థిని అమూల్య, హెచ్ఐవి పై పనిచేస్తున్న సంఘసంస్కర్త మేరీ తదితరులు వారు చేస్తున్న రంగాలకు సంబంధించిన వివరాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. జిల్లా అధికారులతో ముఖాముఖి సందర్భంగా జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి




డాక్టర్ పుట్ల శ్రీనివాసులు జిల్లాలో టీబీ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలు, చికిత్స, తదితర అంశాలను వివరించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ క్షయ వ్యాధిని జిల్లాలో సమూలంగా నిర్మూలించేందుకు ఉన్న అడ్డంకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో టీబీ పట్ల అవగాహన కల్పించాలని, క్షయ వ్యాధి నివారణకు సొసైటీలో అందరినీ భాగస్వామ్యం చేయాలని అన్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో కవులు, కళాకారులు , రచయితలు వివిధ రంగాలలోని ప్రముఖులను టీబి ముక్త్ భారత్ లో భాగస్వాములను చేసి వారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి టీబిని పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపట్టాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి సూచించారు. టి బి నివారణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న టీబి ముక్త్ భారత్ కార్యక్రమానికి భారత ప్రధాని సైతం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, గ్రామాలలో సర్పంచ్ లను చురుకుగా పాల్గొనే విధంగా చూడాలని ,కవులు, కళాకారులు, రచయితల ద్వారా సాంఘిక నాటకాలు, నాటికలు ,పద్యాలు,పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించాలని ,టీబికి వ్యతిరేకంగా అందర్నీ భాగస్వాములు చేయాలని సూచించారు. అలాగే నల్గొండ జిల్లాలో గాంజా ఎక్కువ మొత్తంలో



ఉందని తెలుసుకొని గాంజా నిర్మూలనలో సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ రెండు అంశాలపై తో పాటు, మహిళా సాధికారతకు కృషి చేయాలని, ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాకారులు, కవులు, పర్యావరణవేత్తలు సైతం టీబీ ముక్తుభారత్ లో పనిచేయాలని కోరారు. విశ్వవిద్యాలయ వీసీలు మొదలుకొని కింది స్థాయి వరకు అందరూ భాగస్వాములు అయితే టీబి, మాదకద్రవ్యాలను పూర్తిగా నివారించవచ్చని, అప్పుడు నల్గొండ జిల్లాను టీబి, మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దవచ్చునిఅన్నారు. ముఖ్యమైన పథకాల అమలులో గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేకించి మారుమూల గిరిజన ప్రాంతాలపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో చివరి మనిషి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రంగాలలో పని చేస్తున్న ప్రముఖులు వారు సొసైటీకి ఏం చేయగలమో ఆలోచించాలని, ఈ విషయంపై ఎంపీ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పునరుద్ఘాటించారు. నల్గొండ జిల్లాలో వైద్యం, ఆరోగ్యం, విద్య పథకాల అమలు పట్ల ఆయన జిల్లా యంత్రాంగాన్ని ప్రశంసించారు. అలాగే పోషణ అభియాన్ తో పాటు, ఇతర పథకాలు బాగా అమలు చేస్తుండడం పట్ల కితాబునిచ్చారు. పౌష్టికాహారం టి బి నివారణ, మాదకద్రవ్య నివారణ, తదితర పథకాలలో సమాజంలోని ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎంపీ రఘువీర్రెడ్డిలు రాష్ట్ర గవర్నర్ ను శాలువా,మేమేంటోతో సత్కరించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు నల్గొండ జిల్లాలో టీబి నివారణకు ముఖ్యుల సలహాలు తీసుకోవడమే కాకుండా, జిల్లా యంత్రాంగంతో కలిసి పని చేస్తామని అన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో ఆసియాలోనే అతి పెద్ద రైస్ మిల్లు ఇండస్ట్రీ ఉందని, దీనివల్ల వాతావరణ కాలుష్యం ,టీబి వంటి వ్యాధులు సోకడానికి ఆస్కారం ఉందని ,ఆ ప్రాంతంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించి టీబి నివారణకు కృషి చేస్తామన్నారు. అలాగే పట్టణాలలో గాంజా వాడకం ఎక్కువగా ఉందని, దీనిని నివారించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఏసీపీ మౌనిక, డిఎఫ్ఓ రాజశేఖర్ ,రాష్ట్ర గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు , తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం APTELRNI No. 2009/27246

# అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేసే కుట్రను తిప్పి కొట్టాలి

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి







**నల్లగొండ సెప్టెంబర్ 15 (అక్షర కలం ):**

సోమవారం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ పెద్ద గడియారం సెంటర్లో మంత్రి క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ, పి.ఏం.శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, బోధనా బాధ్యత అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించాలని,ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ ఒకే ఆన్లైన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,5 జి నెట్వర్క్ కలిగిన మొబైల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ మానిఫెస్టో లో పెట్టిన అంగన్వాడీల వేతనం 18 వేలు, పి.ఎఫ్.అమలు చేయాలని,ఐసిడిఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె కాలం వేతనాలు ఇవ్వాలని,రిటైర్మెంట్ జి ఓ 8 ను సవరించి పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ తక్షణమే అమలు చేయాలని కోరారు 3 నెలల పీఆర్సీ, మినీ టీచర్స్ కు 11 నెలల ఏరియర్స్ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు రిటైర్మెంట్ అయిన వాళ్ళకు 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని,ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు అంగన్వాడీ వ్యవస్థను పరోక్షంగా నిర్వీర్యం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు అంగన్వాడి లా సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా సెప్టెంబర్ 25 న చలో సెక్రటేరియట్ జరుగుతుందని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా హైదరాబాద్ కు వెళ్లాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 8 న రాష్ట్ర వ్యాప్త సమ్మె,జిల్లా కేంద్రాలలో 5 కిలోమీటర్లు పాదయాత్రలు చేయాలని,17 నుండి ఫోన్లు అధికారులకు ఇచ్చేసి రిజిస్టర్స్ లో రాస్తూ ఆన్లైన్ సమ్మె నిర్వహించాలని రాష్ట్ర కమిటి నిర్ణయించినదాని అంగన్వాడీలంతా ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొడిసెట్టి నాగమణి కార్యదర్శి బొందు పార్వతి వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి భువనగిరి జిల్లా కార్యదర్శి రమ, ఉపాధ్యక్షులు మణెమ్మ వివిధ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సునంద సైదమ్మ: ఫాతిమా ,సరితా, స్వప్న స్వరాజ్యం సముద్రమ్మ సుభాషిని సునంద ఎల్లమ్మ జానమ్మ సంధ్య సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి అవుట రవీందర్ లకపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలి.....

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (అక్షర కలం )**

స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నందు స్వచ్ఛతా హి సేవ-2025 పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతతో పల్లెలు మేరవాలని పకడ్బందీగా ఈ కార్యక్రమం జరగాలని, స్వచ్ఛోత్సవ్ థీమ్తో ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజులు గ్రామాలు, మున్సిపాలిటీలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ,




ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, వేస్ట్ నుండి ఆర్ట్ క్రియేట్ చేయడం, ఫుడ్ స్ట్రీట్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమాలు అన్ని శాఖలు భాగస్వామ్యంతో చేపట్టాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత, %ూ౦+% లు, గ్రామ పెద్దలు, భాగస్వామ్యం తో చేపట్టి సంబంధిత పంచాయతీ కార్యదర్శులచే కార్యక్రమంలో ప్రారంభానికి ముందు మరియు ఆ తరువాత ఫోటోలను తీసి మండల కంప్యూటరు ఆపరేటర్స్ ద్వారా %+ూ×% వారి పోర్టల్ నందు నమోదు చేయవలెనని, మండల స్థాయిలో %వీూణూ౦ డ వీూ౦% లుపర్యవేక్షించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డి ఆర్ డి ఎ పి డి వి. వి. అప్పారావు, డీపీవో యాదగిరి, డి ఏం హెచ్ ఓ చంద్రశేఖర్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్ పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (అక్షర కలం )**




ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు తో కలసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలను సమీక్షిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్న శాఖల అధికారులు పెండింగ్ ఫిర్యాదులపై దృష్టి సారించి తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి తమ శాఖ సిబ్బందితో రేపు, ఎల్లుండి స్టాఫ్ మీటింగ్ పెట్టాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ మీటింగ్ లేదా వెబ్ ఎక్స్ మీటింగ్ పెట్టి సిబ్బందికి సూచనలు జారీ చేయాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేకుండ పూర్తి చేయాలని అన్నారు. కాగా ఈ సోమవారం భూములకు సంబంధించి 10 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 9 ,వైద్య ఆరోగ్య శాఖ కి 2, డి పి ఓ కి 2, ఇతర అధికారులకు 18 ఫిర్యాదులు ,మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయని వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించెందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, , సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్ నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి సుదర్శన్ రెడ్డి, సూపర్టెండెంట్లు,అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.






# శాఖల సమన్వయం తో"స్వస్త్ నారి,సశక్త్ పరివార్ అభియాన్ "(ఆరోగ్య మహిళా, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (అక్షర కలం )**




సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోవైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్ పోర్స్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తేదీ 17.09.2025 నుండి 02.10.2025 వరకు ఈ కార్యక్రమం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్నీ ఆరోగ్య కేంద్రాల యందు ప్రత్యేక మహిళా ఆరోగ్య వైద్య శిభిరాలను, ప్రత్యేక వైద్య నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడుతాయని జిల్లా అధికారులందరు తమ శాఖ ద్వారా భాగస్వామ్యమై సహాయ సహకారాలు అందించాలని సూచించారు."స్వస్త్ నారి, సశక్త్ పరివార్ అభియాన్ "(ఆరోగ్య మహిళా, శక్తివంతమైన కుటుంబం) కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ వారి సమన్వయంతో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను, ప్రత్యేక వైద్య నిపుణులచే అన్నీ ఆరోగ్య కేంద్రాల( జనరల్ ఆసుపత్రి) లలో మహిళా ఆరోగ్య వైద్య శిభిరాలు ఏర్పాటు చేయబడుతాయనీ అన్నారు. ఈ కార్యక్రమం ద్వారాఅధిక రక్తపోటు, మధుమేహం, నోటి కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, కేన్సర్, క్షయ, రక్త హీనత, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు – కంటి, చెవి, ముక్కు, గొంతు, దంతాలు, చర్మ సంబంధిత, మానసిక సంబంధమైన గర్భిణీ పరీక్షలు, రక్త హీనత పరీక్షలు, కార్డ్, వ్యాధినిరోధక టీకాలు నిక్షయ మిత్ర, టి బి పేషెంట్ సపోర్ట్ ,ఆభా కార్డ్ నమోదు, కిశోరబాలికలు/యువతులకు రుతుస్రావ సంబంధ పరీక్షలు మరియు పోషణ ఆహార పదార్థాలలో 10% వంట నూనెలు, చక్కెర తగ్గించటం, రక్తదాన శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ , విద్యా శాఖ, యువజన, పంచాయతీ రాజ్ సంస్థలు, గ్రామీణాభివృద్ధి, గిరిజనాభివృద్ధి మరియు సామాజిక సంస్థల భాగస్వామ్యంతో మన జిల్లాలో అమలు పరిచి విజయవంతం చేస్తామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సమావేశంకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డి ఆర్ డి ఏ పిడి వివి అప్పారావు,అన్నీ శాఖల జిల్లా అధికారులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు హాజరైనారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**నల్లగొండ,సెప్టెంబర్,15 (అక్షర కలం )**



సోమవారం తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) నల్గొండ జిల్లా 4వ మహాసభ జిల్లా అధ్యక్షుడు పెంజర్ల సైదులు అధ్యక్షతన స్థానిక దొడ్డి కొమురయ్య భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 12 లక్షల మంది రవాణా రంగ కార్మికులు సరుకు మరియు ప్రజా రవాణా చేయడంలో కీలక పాత్ర పోషిస్తూ సమాజాభివృద్ధికి దోహదం చేస్తున్నారని అలాంటి కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా పోరాడుతున్న ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2019 మోటార్ వాహన చట్టాన్ని తెచ్చి రవాణా రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్ర చేస్తుందని అన్నారు. ఫెడరేషన్ జిల్లా జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.... రవాణా రంగ కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు వారిపై భారాలు మోపడంలో అగ్రభాగాన ఉన్నాయని అన్నారు. డీజిల్ ,పెట్రోల్ ధరలు, స్పేర్ పార్ట్స్, ఫైన్స్,చాలాన్స్ పేరుతో కార్మికులను పీల్చి పిప్పి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ ఉపాధి దొరకని యువత స్వయం ఉపాధి కోసం రవాణా రంగంలోకి వస్తే ఆర్టిఏ పోలీసులు వేధింపులతో సతమతమవుతున్నారని అన్నారు.రవాణా రంగ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలు రూపొందించడం కోసం సెప్టెంబర్ 21న హైదరాబాద్ లో జరిగే ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. అనంతరం 21 మందితో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెంజర్ల సైదులు,కార్యదర్శిగా సిహెచ్ లక్ష్మీనారాయణ, కోశాధికారిగా భీమగాని గణేష్, ఉపాధ్యక్షులుగా మల్లు గౌతమ్ రెడ్డి,అద్దంకి నరసింహ,నాగటి జోసెఫ్, సహాయ కార్యదర్శులుగా పి,రాములు,వేముల వెంకటేష్,శంకర్, సోషల్ మీడియా కన్వీనర్ గా ఆదిమల్ల సుధీర్ తో పాటు మరో 9 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోలె సత్యనారాయణ,జాల మారయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955